# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition


మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 28 సెప్టెంబర్ 2025 | ■ 14 పేజీలు




## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




# డామిట్ కథ అడ్డం తిరిగింది..!


13


■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ అంతా భ్రాంతియేనా..? ■ రిజర్వేషన్లు మార్పుతో బంగపడ్డ ఆశావహులు ■ ఆదివాసుల జిల్లాలో ఎస్టీలకు మొండిచేయి..!

■ కొందరికి మోదం.. మరికొందరికి ఖేదం ■ కల్లలుగా మిగిలిన కలలు ■ సందిగ్ధంలో రాజకీయ నాయకులు ■ రెండేళ్లుగా పెడుతున్న ఖర్చులు వృథా

■ ఒకవైపు రిజర్వేషన్ల ఖరారు.. పూర్తి స్పష్టతత లేక మరోవైపు సందిగ్ధత ■ ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై కోర్టును ఆశ్రయించడంతో ఉత్కంఠత

■ జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు రిజర్వేషన్లు పూర్తి ■ ఖరారు చేస్తూ కలెక్టర్ల ప్రకటన ■ ఉమ్మడి జిల్లాలో నలుగురు చైర్‌పర్సన్లకు కలిసి రాని రిజర్వేషన్లు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. డెడికేషన్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచి, వార్డు మెంబర్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు శనివారం అన్ని జిల్లాల్లో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించిన అధికారులు రిజర్వేషన్ల ప్రక్రియకు తుదిరూపు ఇచ్చారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, జనరల్ రిజర్వ్ స్థానాల్లో మహిళలు పోటీ చేసే స్థానాలపై డ్రా నిర్వహించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు, ఆర్డీవో ఆధ్వర్యంలో ఎంపీటీసీ, సర్పంచి స్థానాలు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో గ్రామ వార్డు మెంబర్ల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఇలా ఓ వైపు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారవుతుండగానే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోపై కోర్టులో పిటిషన్ వేసినట్లు వార్తలు రావడం సంచలనం సృష్టించింది. ఇప్పుడు చేసిన రిజర్వేషన్లు ఉంటాయా? ఉండవా? అన్న సందిగ్ధత నెలకొన్నది.

## వంతెనలు నిర్మించరు.. కష్టాలు తీర్చరు..!

■ వానకాలమంటే వణుకే ■ ఒక్క నెలలో ఇద్దరు మృతి..

■ వర్షాలకు వాగులు ఉప్పొంగి రాకపోకలు బంద్

■ ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యవసర సేవలకు అంతరాయం

■ రోడ్లు, వంతెనలు లేక దశాబ్దాలుగా అష్టకష్టాలు


5




వర్షాకాలం వస్తుందంటే చాలు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సరైన రవాణా సదుపాయం లేక అత్యవసర వైద్యం అందని పరిస్థితి ఏర్పడుతుంది. ఏజెన్సీ గ్రామాల వైపు ఉన్న ప్రజలు మండల కేంద్రం, జిల్లా కేంద్రాలకు చేరు కోవాలంటే సాహస యాత్ర చేయవలసి వస్తోంది. వాగులు, వంకలు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో రోజుల తరబడి సంబంధాలు తెగిపోతాయి.. ఇటీవల వాగులు ఉప్పొంగి సకాలంలో వైద్యం ఒకే నెలలలో ఇద్దరు మృత్యువాతపడ్డారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వానలు వద్దు దేవుడా అని కోరుకుంటున్నారు.

## నైపుణ్యంతో మంచి ఉపాధి అవకాశాలు లభ్యం

■ ఏటీసీ కేంద్రాల ద్వారా పోటీపడేలా కోర్సుల నిర్వహణ

■ కోర్సులను పక్కాగా నేర్చుకుంటే భవిష్యత్ ఉంటుంది

■ ఏటీసీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్




వివరాలు 3లో




## కాత్యాయని అవతారంలో సరస్వతీ అమ్మవారు

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆరవరోజు కాత్యాయని అవతారంలో సరస్వతీ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. రవ్వ కేసరి, అల్లం గారెలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి అధికారి



■ రూ.10వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ టెక్నికల్ అసిస్టెంట్
■ మంచిర్యాల జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులతో పలు శాఖల్లో గుబులు - 6లో




14


## అమ్మ బయల్లెల్లినాదో తల్లి బయల్లెల్లినాదో..!

■ గంగమ్మ చెంతకు.. మహా పోచమ్మ తల్లి ఆభరణాలు

■ అడుగడుగునా అమ్మవారి ఆభరణాలకు ప్రజల నీరాజనాలు

■ అడెల్లి ఆలయం నుండి సాంగ్వి బయల్లెల్లిన అమ్మవారి ఆభరణాలు

■ అడెల్లిలో ప్రారంభమైన గంగనీళ్ల జాతర ■ వేలాదిగా తరలివస్తున్న జనం

నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన అడెల్లి మహాపోచమ్మ తల్లి గంగ నీళ్ల జాతర శనివారం ఆభరణాల తరలింపుతో వైభవంగా ప్రారంభమైంది. ఆలయ సేవాదారులు ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కాలినడకన తన సోదరి అయిన గంగామాత (గంగానది) చెంతకు తరలించారు. ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులు పట్టి గ్రామ పొలిమేర వరకు సాగనంపారు. ఇలా సారంగాపూర్ మండలంలోని అడెల్లి, సారం గాపూర్, యాకరపెల్లి, వంజర్, ప్యారమూర్, దిలావర్‌పూర్ మండలంలోని మాడేగాం, దిలావర్‌పూర్, బన్సపెల్లి, కంజర్, మల్లాపూర్ మీదుగా సాంఘ్వి గ్రామానికి చేరుకున్నాయి.



### రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు
# అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు

- విద్యార్థులు నైపుణ్యంపై ఫోకస్ పెట్టాలి
- యువతలో స్కిల్స్ కోసమే ఏటీసీ కేంద్రాల ఏర్పాటు
- స్కిల్ ఉంటే విదేశాల్లోనూ ఉద్యోగావకాశాలు
- ఏటీసీ సెంటర్ ప్రారంభంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధ్యాపకులు..




**మంచిర్యాల, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** నేటి పోటీ ప్రపంచంలో రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న రంగాలలో సాంకేతికతకు అనుగుణంగా వృత్తి విద్య కోర్సులు అందించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ వై. రమేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంచిర్యాల, నస్పూర్, జన్నారం, మందమర్రి ప్రాంతాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులోని సీట్లను 100 శాతం అడ్మిషన్లు పూర్తి






చేసి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో రోబోట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర సాంకేతిక రంగాలకు సంబంధించి అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ఈ క్రమంలో రానున్న కాలానికి అనుగుణంగా వృత్తి విద్య కోర్సులను అందించి యువతకు ఉపాధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మ్యాన్ పవర్ పెంపొందించడం జరుగుతుందని, అభ్యర్థులకు నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఐ.టి.ఐ., డిప్లొమా కోర్సులను అధునాతనంగా అభివృద్ధి చేసి అందించడం జరుగుతుందని, 2047 నాటికి దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సర్వీస్ సెక్టార్, ప్రొడక్టివిటీ, ఉద్యోగాలు, ఉపాధి దిశగా ఇంజనీరింగ్, టెక్నికల్ సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న రంగాలలో ప్రజా ప్రయోజనాల కోసం అవసరమైన సేవలు అందించేందుకు అధునాతన సాంకేతికతతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన నూతన ఆలయ పాలకమండలి

**దిలావర్‌పూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పురాతన ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శ్రీశ్రీ మాతా అన్నపూర్ణ కదిలి పాపహరేశ్వరా ఆలయ నూతన పాలకమండలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆలయ కమిటీ చైర్మన్‌గా నార్వాడి వెంకట్రావు పటేల్‌తో పాటు ఏడుగురు సభ్యులను డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. డైరెక్టర్లుగా సింది అనురాధ దత్తు పటేల్, ఆలూరు రమేష్, సప్పల ప్రతిభా భారతి రవి, పిప్పర చిన్న భోజన్న, పులిల లింగన్న, పట్కూరి సుధా మాధవరెడ్డి, పంచాక్షరి లతో ఆలయ అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. నూతనంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నార్వాడి వెంకట్రావు పటేల్ మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం లభించడంతో చాలా సంతోషంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, డిసిసి అధ్యక్షులు



రావు కూచాడి శ్రీహరి రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వం మీపై నమ్మకంతో ఈ ప్రత్యేక బాధ్యత అప్పగించిందని ఎల్లవేళలా ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులను శ్రీహరిరావు సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీహరి రావును కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.



### గొప్ప మనసు చాటుకున్న ఆదివాసీలు
# పాఠశాలకు భూమి విరాళం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** ఆదివాసీ బిడ్డలు పాఠశాలకు తమ భూమిని విరాళం అందించి.. తమ గొప్ప మనసు చాటుకొని ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ మండలంలోని న్యూ చించుఘాట్ గ్రామంలో గల దిశ మోడల్ స్కూల్‌కు గ్రామానికి చెందిన ఉయిక భీంరావ్, ఉయిక మహేష్ కుటుంబం 2.10 ఎకరాల భూమిని విరాళంగా అందించి తమ గొప్ప మనసును చాటుకున్నారు. శనివారం పాఠశాల ఆవరణలో భూమిని చించుఘాట్ రాయిసెంటర్ ఆధ్వర్యంలో గిరిజన స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ప్రేమ్ దాస్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా భూ దాతలను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో రాయి సెంటర్ సార్మేడి పరశురాం, శ్యాంరావ్, మాజీ ఎంపీటీసీ జంగుబాపు, గ్రామపటేల్ రాజు, శ్యాంరావ్, కేశవ్ పాల్గొన్నారు.

### తెగిన విద్యుత్ వైరు..
# తప్పిన పెను ప్రమాదం

**బోథ్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** నియోజకవర్గ కేంద్రంలోని 8వ వార్డులో శనివారం ఉదయం అకస్మాత్తుగా విద్యుత్ వైరు తెగి కింద పడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వైరు తెగిన ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది వర్షంలోనే మరమ్మత్తులు చేపట్టి విద్యుత్‌ను పునరుద్ధరించారు. విద్యుత్ వైర్లు పాతవి కావడంతో లోడ్ ఎక్కువ అవుతుండడం వల్ల తెగిపోతున్నాయని వెంటనే విద్యుత్ వైర్లను మార్చాలని స్థానికులు కోరుతున్నారు. మరమ్మతులు చేపట్టిన వారిలో విద్యుత్ సిబ్బంది ఏఎల్ఎం రాజు, షఫీ ఉన్నారు.



# స్వరాష్ట్ర సాధనకు కృషి చేసిన కొండా లక్ష్మణ్‌బాపూజీ

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొమురం భీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడని, స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని తెలిపారు. రాజకీయరంగంలో వివిధ పదవులలో ప్రజా శ్రేయస్సుకు ఎనలేని సేవలు అందించారని, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలివేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ



తొలి, మలిదశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారు చూపిన సన్మార్గంలో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### అధిక వడ్డీని వసూలు చేస్తున్న
# ఇద్దరు వ్యాపారులపై కేసు నమోదు

**తలమడుగు, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** అమాయక ప్రజలపై అధిక వడ్డీ భారం వేసి మోసం చేసే వాళ్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై రాధిక అన్నారు. తలమడుగుమండలంలోని బరంపూర్ గ్రామానికి చెందిన తుమ్మలవారి ప్రవీణ్, నరసింహులు అమాయక ప్రజలకు సంబంధించిన ఎంప్టీ చెక్కులు, పట్టా పాస్ బుక్కులు పెట్టుకొని వారికి డబ్బు లు ఇచ్చి అధిక వడ్డీని వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేయగా అధిక వడ్డీ లాగుతున్నారని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాధిక ఒక ప్రకటన విడుదల చేశారు.



# నైపుణ్యంతో మంచి ఉపాధి అవకాశాలు లభ్యం

- ఏటీసీ కేంద్రాల ద్వారా ప్రపంచంతో పోటీపడేలా కోర్సుల నిర్వహణ
- ఈ కోర్సులను విద్యార్థులు పక్కాగా నేర్చుకుంటే మంచి భవిష్యత్ ఉంటుంది..
- ఏటీసీ సెంటర్‌ను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏటీసీ(అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) సెంటర్లను ప్రారంభించిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆయన శనివారం జన్నారం మండలంలో రూ. 40లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏటీసీ సెంటర్లలో అత్యంత అత్యాధునికమైన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదవ తరగతి పాస్ అయిన వారికి ఆధునిక సాంకేతికతను అందించేందుకు, వృత్తి నైపుణ్యతలో శిక్షణ ఇచ్చేందుకు ఏటీసీ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లలో శిక్షణను పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ అవకాశం కల్పించేందుకు టాటా కంపెనీ ముందుకు రావడం జరిగిందన్నారు. నూటికి నూరు శాతం టాటా కంపెనీ ప్లేస్మెంట్ కల్పిస్తుందని, యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు మంచి ఉపాధి అవకాశాలు లభించాలంటే ఏటీసీ కేంద్రాల్లోని కోర్సులను పక్కాగా నేర్చుకుంటే భవిష్యత్ ఉంటుందన్నారు. భవిష్య త్తులో రోబోట్,



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర సాంకేతిక రంగాలకు సంబంధించి అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ఈ క్రమంలో రానున్న కాలానికి అనుగుణంగా వృత్తి విద్య కోర్సులను అందించి యువతకు ఉపాధి శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మ్యాన్ పవర్ పెంపొందించడం జరుగుతుం దని, అభ్యర్థులకు నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, ఐటీఐ ప్రిన్సిపాల్ రాములు, తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఎంఈఓ విజయకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, పొన్కల్ పీఏసీఎస్ చైర్మన్ రవి తదితరులు పాల్గొన్నారు.



## వర్షంలో రైతుల రాస్తారోకో

**తలమడుగు, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

యూరియా కొరత, రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాకపోవడంపై అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కుచులాపూర్ గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్తులు ప్రతిపక్షాల నాయకులు శనివారం రోజు మహారాష్ట్రకు వెళ్లే అంతర్ రాష్ట్ర రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. వారు పోస్టర్లను పట్టుకొని పెద్ద మొత్తంలో నినాదాలు చేస్తూ రాస్తారోకోను చేపట్టారు. పోలీసులు చేరుకొని ఆ ధర్నా రాస్తారోకోను సద్దుమణిగించారు.

## రాయితీ సిలిండర్ల పట్టివేత

**జైనూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

రాయితీ సిలిండర్ల పట్టివేత ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రాజ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు హోటళ్లలో జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రాజ్ కుమార్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హోటల్లలో అక్రమంగా వినియోగిస్తున్న 08 డొమెస్టిక్ సిలిండర్లను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని అని తెలిపారు. హోటళ్ళ యజమానులపై చర్యలకుపై అధికారులకు నివేదిక సమర్పించనైనదని అన్నారు. హోటల్లు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలని ఈ సందర్భంగా తెలియజేయనైనది. నిబంధనలకు విరుద్ధంగా సిలిండర్లనువినియోగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో శనివారం మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ సాధన ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర సమర యోధులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీ సీ ప్రముఖ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి తరం బీసీ కులాల వారు అడుగులు వేయవలసిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ కదార్ల నరసయ్య, బీసీఐఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ శ్రీరాముల కొండయ్య మంచిర్యాల



జిల్లా కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ మహేంద్ర సంఘం నాయకుడు కోడి జుట్టు రాజయ్య, ఒడ్డెర సంఘం జన్నారం మండల అధ్యక్షుడు కుంట మహేష్, మున్నూరు కాపు సంఘం పొనకల్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఖానాపూర్ నియోజకవర్గ కో-కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం జన్నారం మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, వినేష్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

మహిళలను ఆరోగ్యవంతులను చేయడమే ప్రభుత్వ ధ్యేయమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన మెగావైద్య శిభిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ అనితతో కలిసి ఎమ్మెల్యే వినోద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ నేడు మహిళల్లో ఎక్కువమంది రక్తహీనతతో బాధపడేవారు ఉన్నారని పేర్కొన్నారు. మహిళల్లో నెలకొన్న అన్నిరకాల వ్యాదులకు ఈ వైద్య శిబిరంలో వైద్య చికిత్సలందిస్తారని, మహిళలు ఈ శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పోషకాహారం తీసుకొని ఆరోగ్యవంతులుగా తయారు కావాలన్నారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం అక్టోబర్ 2వ తేదీవరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్, కాంగ్రెస్ టౌన్ ప్రసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, జిల్లా సీనియర్ నాయకుడు మునిమంద రమేష్, బెల్లంపల్లి డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ వో డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా వైద్య విధాన పరిషత్ కో ఆర్డీనేటర్ డాక్టర్ కొటేశ్వర్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరేంటెండెంట్ డాక్టర్ జీడి రవికుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, డీ పీ వో ప్రశాంతి, వైద్యులు ఇవాంజలి, శబ్బిర్ అహ్మద్, సుచరిత, పద్మ, కిరణ్ కుమారి, కృపా బాయి, తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను భావితరాలకు అందించాలి

**బోథ్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ధన్నూర్ (బి) గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏమ్మెల్యే మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నడవాలని ఆయనలో ఉన్న ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. బోథ్ పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మెరుగు భోజన్న, మల్లేష్, అనిల్, దాస్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, రైతులు అవసరం మేరకు వినియోగించుకో వాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం ఇస్లాంపుర ప్రాంతంలో గల మార్క్ ఫెడ్ జిల్లా కార్యాలయం, రాజీవ్‌నగర్ ప్రాంతంలోని గోదాములను ఆకస్మికంగా సందర్శించి యూరియా నిల్వల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, రైతులు అవసరం మేరకు తీసుకొని వినియోగించుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ, సంబంధిత శాఖల సమన్వయంతో యూరియా పక్కదారి పట్టకుండా నిరంతరం పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దండేపల్లి మండల పద్మశాలి సంఘం కార్యవర్గం నూతన ఎన్నిక

**దండేపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ కమిటిని శనివారం దండేపల్లిలో పద్మశాలి సంఘ భవనంలో సంఘం నాయకుల సమక్ష్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దండేపల్లి మండల పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎనగందుల చిన్నదుబ్బయ్య అధ్యక్షులుగా వంగ శంకరయ్య (నర్సాపూర్), ఉపాధ్యాక్షులుగా అడ్డగట్ల శంకరయ్య (రంగంపల్లి), కొండి శంకరయ్య (మామిడిపల్లి), ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల సత్యం (దండేపల్లి), సంయుక్త కార్యదర్శుగా అశెట్టి చిలుకన్న కన్నెపల్లి), బొల్లి శ్రీనివాస్ (మ్యాదరిపేట), కోశాధికారి సాంబరి కిషన్(గూడెం). ప్రచార కార్యదర్శిగా శంకర్(దండేపల్లి), ముఖ్య సలహాదారులుగా వడ్డెపల్లి దేవయ్య. అలిశెట్టి లక్ష్మణ్, బిల్ల శంకరయ్య, వడ్డెపల్లి రమేష్, శ్యామల శ్రీనివాస్, వావివాల మల్లేష్ దీకొండ మహేందర్, దోమల లక్ష్మణ్, గంగుల శ్రీనివాస్, ఎనగందుల భూమన్నలను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యం ఉండాలి

- విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం..
- ఏటీసీ నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకొని రాణించాలి
- యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ఏటీసీ సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్





**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను శనివారం హైదరాబాద్ లోని మల్లెపల్లి ఏ.టీ.సీ సెంటర్ నుండి మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి, డి. శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టీ.ఐ) ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ.టీ.సీ కేంద్రాలను కలెక్టర్ గ్రంథాలయ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య, గోవర్ధన్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఏటీసీ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించేందుకు వీలుగా నెలకొల్పిన ఆధునిక యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సరికొత్త సాంకేతికత అంశాలతో యువతలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఏ.టీ.సీ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. పారిశ్రామిక అవసరాలకు నైపుణ్యం కలిగిన అభ్యర్థులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

**రూ.4.70 కోట్లతో ఏటీసీ...**

ఏ.టీ.సీ సెంటర్‌కు రూ.4.70 కోట్ల నిధులను ఖర్చు చేశారని వివరించారు. మొదటి ఏడాది ఆరు కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతోందని, క్రమక్రమంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మరిన్ని ఆధునిక కోర్సులలో శిక్షణ అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. టాటా కన్సల్టెన్సీ సంస్థతో ప్రభుత్వం ఒప్పందంకుదుర్చుకుని ఏ.టీ.సీ కేంద్రాలలో శిక్షణ ఇప్పిస్తోందని, దీని వల్ల విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్లేస్ మెంట్ ఉంటుందని, ఈ అవకాశాన్ని యువతీ, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ముత్యం రెడ్డి, ఏ.టీ.సీ కేంద్రాల ఇన్‌స్ట్రక్టర్లు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు





## లక్కీడ్రా తీసిన కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లాలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల స్థానాల రిజర్వేషన్ల ఖరారుకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎం.పి.పి., ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాలకు ఎస్.సి., ఎస్.టి., బి.సి., మహిళా, జనరల్ రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియ జరిపామని తెలిపారు. జిల్లాలోని 18 జెడ్పీటీసీ, ఎం.పి.పి. స్థానాల రిజర్వేషన్లను 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి., ఎస్.టి. వాటాలను నిర్ణయించగా, బి.సి. రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం కేటాయించామన్నారు. మొత్తం ప్రక్రియ వీడియో రికార్డింగ్ మధ్యన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా కొనసాగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిప్యూటీ సీఈవో శంకర్ పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరై రిజర్వేషన్ల ఖరారును పరిశీలించారు. జెడ్పీటీసీ ప్రాదేశిక నియోజకవర్గం రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి..

బాసర - బీసీ మహిళ, తానూర్ - ఎస్సీ జనరల్, భైంసా-ఎస్సీ మహిళ, లక్ష్మణచందా-ఎస్సీ జనరల్, సోన్-బీసీ మహిళ, కుంటాల-బీసీ జనరల్, ముధోల్-బీసీ మహిళ, ఖానాపూర్-ఎస్టీ జనరల్, నర్సాపూర్ జి-బీసీ మహిళ, లోకేశ్వరం-బీసీ జనరల్, సారంగాపూర్-ఎస్టి మహిళ, దస్తురాబాద్-బీసీ జనరల్, కుభీర్,-జనరల్, దిలావర్‌పూర్-జనరల్ మహిళ, కడెం- ఎస్టీ జనరల్, మామడ - జనరల్, పెంబి-జనరల్ మహిళ, నిర్మల్ రూరల్-బీసీ జనరల్.




## నిర్మల్ కలెక్టరేట్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**నిర్మల్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** శనివారం కలెక్టరేట్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.


## బాసరలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**ముథోల్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాధనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షుడు స్వామి, జిల్లా కార్యదర్శి గంగాధర్, మేకల అశోక్ రమేష్, చందర్, గంగేశ్వర్, గణేష్, లింబద్రి తదితరులు పాల్గొన్నారు



## ప్రజాప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి భరోసా

**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సూచించారు. జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆయన వైద్య ఖర్చులు నిమిత్తం రూ.5 లక్షల ఎల్బీసీని వెంకటరమణ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. పేదలకు ప్రభుత్వం కార్పొరేట్ వైద్యం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాదం రాకేశ్ ఉన్నారు.



## పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ట్రైనింగ్ నోడల్ అధికారి శంకర్‌లతో కలిసి స్టేజ్ 1 రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్టేజ్ 1 స్థాయిలో ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా అంశాలు ఉంటాయని, స్టేజ్ 2 స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు అంశాలు ఉంటాయని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని, నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహాలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం 2వ విడత శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## స్వర్ణ ప్రాజెక్ట్‌పై లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సారంగాపూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
మండలంలోని స్వర్ణ ప్రాజెక్ట్‌పై లైట్ల పునరుద్ధరణ పనులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. లైట్ల ఏర్పాటుతో ప్రాజెక్ట్‌పై రాత్రివేళ ఇబ్బందులు ఉండవని, వర్షాకాలంలో నీటి మట్టం, ఇన్‌ఫ్లోను గుర్తించి అవసరమైనపుడు నీటిని దిగువకు విడుదల చేయడానికి అనువుగా ఉండేందుకు రూ. 32.70లక్షలతో లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రాజెక్ట్‌లో నీటి మట్టం, ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో తదితర అంశాలపై నీటి పారుదల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్య నారాయణ, రాజేందర్ రెడ్డి, గంగారెడ్డి, రామ్ శంకర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు నరేష్, చెన్న రాజేశ్వర్, శ్రావణ్ కుమార్, సాహెబ్ రావు, పతాని నర్సయ్య, పోతన్న, వీరయ్య, గణపతి, చిన్నయ్య, మదు, భోజన్న, రజిత్, విజయ్, లక్ష్మన్, ఉప తహశీల్దార్ రవీందర్, నీటిపారుదల అధికారులు, కార్యకర్తలు రైతులు, పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రులు కులమతాలకు అతీతం

### జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
దేవీ నవరాత్రి ఉత్సవాలు కులమతాలకు అతీతంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో అవోప ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలలో తంబోలా ఆటకు ముఖ్య అతిథిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నడూ లేనివిధంగా లక్షెట్టిపేటలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఇట్టి ఉత్సవాలలో కులమతాలకతీతంగా అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. దేవీ నవరాత్రులు ప్రకృతిని పూజించే విధానంగా చూడాలన్నారు. నవరాత్రులలో బతుకమ్మ ఆట ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పూలను దేవుడిగా కొలవడం తెలంగాణ ప్రత్యేకమన్నారు. అనంతరం యూనిట్ అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్ మాట్లాడుతూ... పట్టణంలో ఏడు దేవీ మండపాలు ఏర్పాటు చేయడం శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షుడు సుధాకర్, జిల్లా ఆవోప కార్యదర్శి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి రవీందర్, గౌరవ అధ్యక్షుడు పాలకుర్తి సుదర్శన్, సభ్యులు నరేందుల భీమన్న, కొత్త అనిల్, నరేందుల రమేష్, మాదంశెట్టి సతీష్, మాజీ కౌన్సిలర్ చింత సువర్ణ, నల్మాస్, ధనలక్ష్మి, సాయిని, కవిత, పల్లెర్ల శైలజ, సౌజన్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల ఎఫెక్ట్.. నీట మునిగిన కార్యాలయం

**బెజ్జూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రేంజ్ అధికారి కార్యాలయం ముందు వరద నీరు చేరింది. మండల కేంద్రంలో ప్రధాన రహదారికి ఇరువైపులా మురికి కాలువలు లేకపోవడంతో కురిసిన భారీ వర్షానికి వరద నీరు కార్యాలయం చుట్టూ చేరింది. కార్యాలయానికి వచ్చే అధికారులు, సిబ్బంది, ప్రజలు సైతం నీటిలో నడుచుకుంటూ ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిగా మారిందని తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులు కోరుతున్నారు.





### స్వరాష్ట్రం కోసం పరితపించిన

## కొండా లక్ష్మణ్ బాపూజీ

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త, స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అయన విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలోని అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న వ్యక్తుల్లో ప్రథముడు బాపూజీ అని కొనియాడారు. క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. స్వరాష్ట్రం కోసం పదవులు,ఆస్తులతో పాటు సర్వస్వం త్యాగం చేసిన తెలంగాణ బాపూజీ గా కొండా లక్ష్మణ్ గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# వంతెనలు నిర్మించరు.. కష్టాలు తీర్చరు..!



ఉప్పొంగిన దిందా వాగు (ఫైల్)

- వానకాలమంటే వణుకే
- మారుమూల గ్రామాలకు మెరుగుపడని రవాణా వ్యవస్థ
- ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యవసర సేవలకు అంతరాయం
- రోడ్లు, వంతెనలు లేక దశాబ్దాలుగా అష్టకష్టాలు
- చిన్నపాటి వర్షాలకే వాగులు ఉప్పొంగి రాకపోకలు బంద్
- బాహ్య ప్రపంచంతో సంబంధాలు కట్



బాబసాగర్ నాయకపుగూడ వాగు (ఫైల్)

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలం వస్తుందంటే చాలు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సరైన రవాణా సదుపాయం లేక అత్యవసర వైద్యం అందని పరిస్థితి ఏర్పడుతుంది. ఏజెన్సీ గ్రామాల వైపు ఉన్న ప్రజలు మండల కేంద్రం, జిల్లా కేంద్రాలకు చేరుకోవాలంటే సాహస యాత్ర చేయవలసి వస్తుంది. వాగులు, వంకలు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో రోజుల తరబడి సంబంధాలు తెగిపోతాయని వారి భయం ఒక్కసారి భారీ వాన పడిందా ఇక దిన దిన గండమే. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వానలు వద్దు దేవుడా అని కోరుకుంటున్నారు.

మండలంలో దశాబ్దాలుగా గ్రామాలు వంతెనలు లేక ఇబ్బందులు పడుతున్నాయి. వరదల సమయంలో లో లెవల్ వంతెనల వద్ద వాగులు దాటుతూ పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందిస్తేనే మండలంలోని దిందా, శివపల్లి, నాయకపుగూడ గ్రామాల ప్రజల రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. దింద వాగుపై వంతెనను నిర్మించేందుకు నిధులు మంజూరైన అటవీశాఖ అనుమతులు లేక వాగుపై వంతెన నిర్మాణం శిలాఫలకానికే పరిమితమైంది. బాబాసాగర్ నాయకపుగూడ మధ్యనున్న వాగుపై ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుంచి రూ.3 కోట్లతో వంతెన నిర్మాణం చేపడుతుండగా నేటికీ పనులు పూర్తి చేయలేదు. దీంతో నాయకపుగూడ ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శివపల్లి గ్రామానికి ఇప్పటివరకు రోడ్డు సౌకర్యం లేదు. దారి మధ్యలోనే వాగుపై వంతెన లేక కాలం వచ్చిందంటే వారి బాధలు అన్నీ ఇన్నీ కావు. వాగులు దాటాలంటే సాహసం చెయ్యాల్సిందే. వానాకాలంలో వాగులు దాటాలంటే సాహసం చెయ్యాల్సిందే మండలంలోని దిందా, శివపల్లి వాగులు దాటేందుకు పలువురు ప్రయత్నించి కొట్టుకుపోయి మృతి చెందారు 2015 సంవత్సరంలో ఎంబీఏ విద్యార్థి దాటేందుకు ప్రయత్నించి మునిగిపోయి మృతి చెందాడు. గత ఏడాది శివపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి పంట పొలానికి వెళ్లి వస్తూ వాగు ప్రవాహానికి కొట్టుకపోయి మృతి చెందాడు. పోయిన సంవత్సరం బాబాసాగర్ నాయకపు కూడా వాగును



శివపల్లి వాగు

దాటేందుకు ప్రయత్నించి ఓ వ్యక్తి ప్రవాహ వేగానికి కొట్టుకపోయి పిల్లర్ ఊచలు పట్టుకొని ప్రాణాలు దక్కించుకున్నాడు. ఈ వాగులు ఎప్పుడు ఉప్పొంగిన రోజుల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి వంతెనలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. అటవీ అనుమతులే అడ్డంకిదిందా వాగుపై వంతెన నిర్మాణానికి నిర్మాణానికి అటవీ అనుమతులే ప్రధాన అడ్డంకిగా నిలిచాయి. ఈ వాగుపై వంతెన నిర్మాణం కోసం రూ.3 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా, అటవీ అనుమతులు లేక వంతెన నిర్మాణం ఆగిపోయింది. శివపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు వర్షాకాలం బురదమయం కావడంతో పాటు దారి మధ్యలో ఉన్న వాగు వర్షాకాలం తరచూ పొంగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. వర్షాలు పడితే ఈ మార్గంలో ఉన్న వాగులు ఉప్పొంగితే రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ఎక్కడివారక్కడే ఉండాల్సి వస్తోంది. వాగుల పైన వంతెనలో నిర్మాణం పూర్తయితే ఈ మార్గంలో ఉన్న ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.

### వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలి..



బాబాసాగర్ నాయకపుగూడల మధ్య వాగుపై రూ.3 కోట్లతో వంతెన నిర్మాణం చేపడుతున్నారు. 2019 నుంచి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే రోజుల తరబడి ఇళ్లకే పరిమితం కావాల్సివస్తుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

-కత్తెర్ల భీమేష్, నాయకపుగూడ

### వాగు ఉప్పొంగితే అంతే..



మా ఊరికి రోడ్డు సౌకర్యం, వాగు పై వంతెన లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాము. మా ఊరు గూడెం గ్రామ పంచాయతీకి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఏ అవసరం వచ్చిన గ్రామానికి వెళ్లాలి. చిన్నపాటి వర్షం పడినా వాగు ఉప్పొంగుతుంది. నీళ్లు పారినన్ని రోజులు ఎటు వెళ్లలేని పరిస్థితి. అత్యవసర పరిస్థితులలో దేవుడు పైనే భారం. అధికారులు కల్పించుకొని మా ఊరి రోడ్డు, వంతెన ను తొందరగా పూర్తి చేయాలి. అప్పుడే మా కష్టాలు తీరుతయి.

-గేడం భాస్కర్, శివపల్లి గ్రామం

### అనుమతులు తొందరగా తేవాలి



మా ఊరికి వంతెన నిర్మించేందుకు ఎప్పుడో నిధులు మంజూరైనయి. అటవీశాఖ అనుమతులు లేక పనులు చేస్తలేరని అధికారులు అంటున్నారు. వాగు ఉప్పొంగితే రోజుల తరబడి ఎక్కడి జనాలు అక్కడే ఉండాల్సి వస్తుంది. దీంతో ఇబ్బంది అవుతుంది. వాగుపైన వంతెన లేకపోవడంతో మా గ్రామానికి అత్యవసర పరిస్థితులలో 108 ఆంబులెన్స్ కూడా రాని పరిస్థితి ఉంది. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని తొందరగా పనులు పూర్తి చేయాలి.

-ఆయిల్ల చిన్నక్క, దిందా గ్రామం

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

■ కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శనివారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నిక నిర్వహణలో భాగంగా రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈవో లక్ష్మినారాయణలతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్, సహయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైందని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల అయిన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు తమకు అప్పగించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు లోబడి విధులు నిర్వర్తించాలని చెప్పారు. హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని, మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని



తెలిపారు. సమావేశంలో రిటర్నింగ్, సమాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఏటీసీ సెంటర్ ప్రారంభం

**మందమర్రి, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
మందమర్రిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను శనివారం మంచిర్యాల జిల్లా ఆర్డీవో శ్రీని వాస్, మండల ఎమ్మార్వో పి. సతీష్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏటీసీ సెంటర్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ కళాశాల ట్రై నింగ్ ఆఫీసర్ సునీల్, ఐటీఐ కళాశాల సూప ర్డెంట్ సతీష్, లెక్చరర్స్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను భావితరాలకు ఆదర్శం

**తాండూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గెరిల్ల పోరాటం చేసిన వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి జయంతి వేడుకలను మంచిర్యాల జిల్లా తాండూర్‌లో ఐబీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కులస్తులు, నాయకులు, ప్రముఖులు, ప్రజలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమం అనంతరం పద్మశాలీల ఆధ్వర్యంలో సంతలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దికుంట రామచందర్, మామిడాల రాజేశం, రాంపల్లి ఈశ్వరయ్య, బంక వెంకటేష్



,బండి లింగమూర్తి, వనమాల కైలాసం, జంజీరాల సురేష్, కామని శ్రీనివాస్, అనిల్, చంద్రశేఖర్, వాసాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఖానాపూర్ బస్టాండ్‌లో ఇన్ గేట్ వసతి కల్పించాలి

**ఖానాపూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణంలోని బస్టాండ్ చుట్టూ ఇటీవల ఆర్టీసీ అధికారులు కాంపౌండ్ వాల్ నిర్మించి కేవలం ఒకటే గేటు పెట్టి, దానిలో నుంచే ఇన్ ఔటు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, అంతేకాకుండా బస్టాండ్ చుట్టూ ఉన్న వ్యాపారాలు నష్టపోతున్నాయని పేర్కొంటూ, గతంలో లాగా బస్టాండ్ వెనుక భాగాన ఇన్ గేట్ సౌకర్యం కల్పించాలని వ్యాపారస్తులు, ప్రజలు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యాపారస్తులు, స్థానికులు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తాను ఇదివరకే ఆర్టీసీ అధికారులతో మాట్లాడాలని, కచ్చితంగా ఇన్ గేట్ సౌకర్యం కల్పిస్తామని, స్వయంగా ఆ ప్రాంతానికి వచ్చి పరిశీలిస్తామని, వ్యాపారులు ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. వ్యాపారస్తులు సుభాష్, సుమన్, రాకేష్, రవి, లక్ష్మణ్, చిట్టి, ఏసుదాస్ రెడ్డి, సన్నిత్, గంగాధర్, రాజన్న ఉన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**దండేపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ జాతిపిత, స్వాతంత్ర సమరయోధుడు, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్తబ లహీన వర్గాలు స్ఫూర్తిదాత కొండ లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి పురస్కరించుకోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం నాయకుల శనివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంఘు నాయకులు ఘనంగా నివాళుర్పించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం. నిజాం నిరంకుశ వ్యతిరేఖ ఉద్యమం ప్రత్యేక తెలంగాణ మూడు దశల ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన దేశ సేవకుడు ఆచార్య కొండా లక్షణ్ బాపూజీ అన్ని, ఆయన ఆశయసాధన కోసం మన మందరం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడు కలను అధికారంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దండేపల్లి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శంకర్, నాయకులు దేవయ్య, లక్ష్మణ్, శంక రయ్య, శ్రీనివాస్, రాజ్కుమార్, వెంకటపతి, తిరుపతి, శ్రీని వాస్. రామ స్వామి, నబయ్య, దేవేందర్, సత్తయ్య, శ్రీనివాస్. శంకరవ్వ, చిలుకయ్య, లక్ష్మణ్, మంగ, రత్నమాల, ఉమదేవి, తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా కేలపూర్ పాదయాత్ర

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ నుండి మహారాష్ట్రలోని కేలపూర్ జగదంబ మాత ఆలయం వరకు భక్తులు శనివారం పాదయాత్రను ప్రారంభించారు. సుమారు 41 కిలోమీటర్ల దూరం నడిచి అమ్మవారిని దర్శించుకోనున్నారు. స్థానిక రానిసతిజి ఆలయంలో డీఎస్పీ జీవన్ రెడ్డి పూజలు చేసి, జెండాలను చేతపట్టుకున్న భక్తులు 'జై మాతాది' నినాదాలతో పట్టణ వీధుల గుండా తరలివెళ్లారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ

**ఖానాపూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు సమయతమవుతున్న తరుణంలో ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల సిబ్బందిని అప్రమత్తం చేస్తోంది. దాంట్లో భాగంగా శనివారం ఖానాపూర్ ప్రభుత్వ కళాశాల లో ఎన్నికల సిబ్బందికి శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ శిబిరంలో ఎంపీడీవోలు రమాకాంత్, రమేష్, సునీత, అరుణ, ఎంపిఓ రత్నాకర్ రావు, అనిల్, కవిరాజ్, రమేష్ రెడ్డి, విద్యాశాఖ సమన్వయ కర్తలు లింబాద్రి, లక్ష్మారెడ్డి, వినోద్, తదితరులు ఉన్నారు.



# ఏసీబీకి చిక్కిన అవినీతి అధికారి

## రూ.10వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ టెక్నికల్ అసిస్టెంట్



**కన్నెపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
కన్నెపల్లి మండల కేంద్రంలో ఓ రైతు నుండి పదివేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడిన ఘటనతో మండలంలోని పలుశాఖలలోని అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. కన్నెపల్లి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన పశువుల పాక (షెడ్డు) నిర్మాణం పూర్తిచేసిన ఓ రైతు నుండి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ లో పనిచేసే టెక్నికల్ అసిస్టెంట్ బానోతు దుర్గాప్రసాద్ పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ ఆదిలాబాద్ డిఎస్పి మధు తెలిపారు. వివరాల్లోకెళ్తే మండల కేంద్రంలోని గోమాస కిష్టయ్య అనే రైతు ఉపాధి హామీ పథకంలో తనకు మంజూరైన పశువుల పాక నిర్మాణాన్ని పూర్తి చేశాడు. ఉపాధి హామీలో పశువులపాక నిర్మాణం కొరకు నిధులు మంజూరు అయ్యాయి. ఆ పనికి సంబంధించిన వర్క్ ఐడి నుండి మొదటి విడతగా 48 వేల రూపాయల బిల్లును రైతుకు చెల్లించారు. రెండవ దపా బిల్లు కోసం 15 వేల రూపాయలు లంచం ఇస్తే రెండో బిల్లుని ఎంబి రికార్డు చేస్తానని ఉపాధి హామీ పథకంలో పని చేసే టెక్నికల్ అసిస్టెంట్ భానోతు దుర్గాప్రసాద్ రైతుని లంచం డిమాండ్ చేయడంతో ఆయన అంత ఇచ్చుకోలేని పదివేల రూపాయలు చెల్లిస్తానని చెప్పి ఎసిబి అధికారులను ఆశ్రయించారు. శనివారం రైతు ఇంటి వద్దకి వెళ్లి పదివేల రూపాయల లంచం తీసుకుంటుండగా టిఏ దుర్గాప్రసాద్‌ను ఏసిబి ఆదిలాబాద్ డీఎస్పీ మధు బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతన్ని ఆధీనంలోకి తీసుకొని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఏసిబికి పట్టుబడిన వ్యక్తిని శనివారం కరీంనగర్ ఏసిబి కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి లేదా 9154388963కి సమాచారం అందించాలని తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏసీబీ అధికారుల దాడులు జరగడంతో మండలంలో పనిచేస్తున్న పలు శాఖలోని అవినీతి అధికారులు గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి ఏ శాఖలో ఏం జరుగుతుందో ఎప్పుడు ఏం జరుగుతుందో అని అధికారులంతా ఒక్కసారిగా అయోమయానికి గురయ్యారు. మొదటి నుండి మండల కేంద్రంలో పనిచేసే అధికారులు నిర్లక్ష్య వైఖరి, విధుల్లో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు అనేకం ఉన్నప్పటికీ శనివారం ఏసిబి దాడులు జరగడంతో మండలంలోని ఆయా శాఖలోని అధికారులంతా ఉలిక్కిపడ్డారు.



## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎంపీపీ, జడ్పీటీసీ

# స్థానాలకు రిజర్వేషన్ కేటాయింపు

**■ డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రక్రియను ప్రకటించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 15 మండలాల జడ్పీటీసీ, ఎంపీపీల రిజర్వేషన్లను శనివారం జిల్లా అదికార యంత్రాంగం ఖరారు చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారితో కలిసి జిల్లాలోని జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్ ప్రక్రియను డ్రా పద్ధతిన నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిన రిజర్వేషన్ స్థానాల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 15 మండలాల జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల, వెనుకబడిన తెగల, మహిళ స్థానాల కేటాయింపు రిజర్వేషన్ ప్రక్రియను డ్రా పద్ధతిన నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మినారయణ, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టల నాయకులు పాల్గొన్నారు.

**జడ్పీటీసీ, ఎంపీపీల రిజర్వేషన్ల వివరాలు ఇలా..**

ఆసిఫాబాద్ ఎస్టీ(జనరల్) ఎస్టీ మహిళ, సిర్పూర్(యూ) జనరల్ ఎస్టీ మహిళ, లింగాపూర్ జనరల్ మహిళ ఎస్టీ మహిళ, జైనూరు బీసీ జనరల్ ఎస్టీ జనరల్, తిర్యాణి బీసీ మహిళ జనరల్, కెరమెరి బీసీ జనరల్ జనరల్ మహిళ, వాంకిడి ఎస్టీ మహిళ ఎస్టీ జనరల్, రెబ్బెన బీసీ మహిళ బీసీ జనరల్, బెజ్జూరు ఎస్టీ జనరల్ ఎస్టీ జనరల్, పెంచికలపేట ఎస్సీ మహిళ ఎస్సీ మహిళ, కాగజ్‌నగర్ బీసీ మహిళ బీసీ మహిళ, కౌటాల బీసీ జనరల్ బీసీ జనరల్, చింతలమానేపల్లి ఎస్టీ జనరల్ బీసీ మహిళ, దహెగాం ఎస్టీ మహిళ ఎస్సీ జనరల్, సిర్పూర్(టి) ఎస్సీ జనరల్ బీసీ జనరల్.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం తెలంగాణకు ఆదర్శం



**నిర్మల్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట గల బాపూజీ విగ్రహానికి శనివారం పద్మశాలి కులస్తులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడని కొనియాడారు. ఆయన ఆశయాలను మనమందరం ముందుకు తీసుకువెళ్దామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, నిర్మల్ ఆత్మ కమిటీ చైర్మన్ కోండ్రు రాంరెడ్డి, కాలువ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంగూరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో మెరిసిన

# అర్జీయూకేటీ విద్యా కుసుమలు

**ముథోల్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** ఆర్జీయూకేటీ విద్యార్థులు ప్రతిభ చాటారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో అర్జీయూకేటి పూర్వ విద్యార్థులు సత్తా చాటారు. ఎనిమిది మంది ఆర్జీయూకేటి విద్యార్థులు డిఎస్పీలుగా ప్రభుత్వ ఉద్యోగన్నీ సాధించారు. ఎన్. స్వామి (సిద్ధిపేట), బి. అమరేందర్ (ఆదిలాబాద్), ఆదికేశవరెడ్డి(హైదరాబాద్), సాయిచరణ్ (నల్లగొండ), నిఖిల (నిజామాబాద్), భవాని (నల్లగొండ), ఎల్. శ్రీకాంత్ (సిద్ధిపేట) కవిత (వనపర్తి) వున్నారు. వీరితో పాటు శ్రీరాంకుమార్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంటుగా,రాజశేఖర్ రెడ్డి(సూర్యాపేట) కమర్షియల్ ట్యాక్సు ఆఫీసరుగా, ఎం.సురేశ్ (కరీంనగర్ మండల పరిషత్ డెవలప్మెంటు ఆఫీసరుగా, మరో విద్యార్థి వెంకటేష్ ఆడిట్ ఆఫీసరుగా ఎంపికయ్యారు. ఆర్జీయూకేటీ పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపికైనందుకు ఆర్జీయుకేటి ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డి ప్రొ. ఇ. మురళీ దర్శన్, హర్షం వ్యక్తం చేశారు. అర్జీయూకేటి యూనివర్సిటీ పేరును పతాక స్థాయిలో నిలబెట్టిన వీరిని వీసీ అభినందించారు. మరెన్నో ఉన్నత శిఖరాలు సాధించాలని వీసీ గోవర్ధన్ ఆకాంక్షించారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దీ చోడ్‌పై సంతకాల సేకరణ



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓట్ చోర్ గద్దీ చోడ్‌ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్న ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాలతో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంచార్జి కంది శ్రీనవాస రెడ్డి నేతృత్వంలో క్యాంపెయిన్ నిర్వహించారు. శనివారం జైనథ్ మండలం బెల్గాం గ్రామంలో బీజేపీ ఓట్ల చోరీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు పత్రాలు పంచుతూ సంతకాలు తీసుకొని ఓట్లచోరీ పై సిగ్నేచర్ క్యాంపెయిన్ చేపట్టారు. నియోజకవర్గంలో ప్రస్తుత నూతన ఓటర్ లిస్ట్‌లో ఏవైనా దొంగ ఓట్లు నమోదైతే పార్టీ పెద్దల దృష్టికి తీసుకురావాలన్నారు.

# ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం తెలంగాణలో ఆడపడుచుల పండగ బతుకమ్మ వేడుక అని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రకృతిలో లభించే పూజలను సేకరించి బతుకమ్మ పేర్చి ప్రకృతిని దేవతగా కొలిచే తెలంగాణ మహిళల సాంస్కృతిక పండగ వేడుక అని అన్నారు. తెలంగాణలో ఆడపడుచులకు ఎంతో గౌరవం ఉంటుందని చెప్పారు. మహిళలందరు కలిసి సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి దిశగా అనేక పథకాల ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు, కలెక్టరేట్‌లోని మహిళా ఉద్యోగులకు, మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి సాగు.. వ్యక్తి అరెస్ట్

**జైనూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** జడుగూడ-ధాబోలీ గ్రామ శివారులో గంజాయి మొక్కలను సాగు చేస్తున్న వ్యక్తిని జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, ధాబోలీ గ్రామానికి చెందిన ఆత్రం లక్ష్మణ్ (55) అనే రైతు తన భూమిలో 10 గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నాడు. టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని గంజాయి మొక్కలతో జైనూర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించగా, అక్కడ కేసు నమోదు చేశారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల సాగు, వినియోగం, రవాణా, విక్రయం చట్టవ్యతిరేకమని, ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి సంఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 లేదా 871 2670551 నంబర్ ద్వారా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆపరేషన్‌లో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్స్ విజయ్, రమేష్, సంజీవ్, దేవేందర్ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామంలో మాలావత్ చంద్రు అనే రైతుకు చెందిన ఆవు శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మృతి చెందింది. చెరువు సమీపంలో ఆవు మేత మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ వైర్లకు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని భాధిత రైతు తెలిపాడు. విద్యుత్ శాఖ తరుపున నష్టపరిహారం అందించాలని రైతు వేడుకున్నాడు.





# జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్ల కేటాయింపు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎంపి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపుపై ప్రభుత్వానికి వివరాలు సమర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కోసం ఎస్.సి.,ఎస్.టి, బి.సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగిందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి.సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 4 ఎస్. సి., 7 బి. సి., 3 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 7 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం. పి. పి. కొరకు 2 ఎస్. టి., 4 ఎస్. సి., 7 బి. సి., 3 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 7 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





## పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
పోలీస్‌శాఖలో పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శనివారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న రవీందర్ రెడ్డి, బజార్హత్నూర్‌లో విధులు నిర్వర్తిస్తున్న భూమన్న హెడ్ కానిస్టేబుల్‌లకు ఏఎస్ఐలుగా పదోన్నతి లభించగా వారికి ఎస్పీ స్టార్‌ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందని ప్రజలకు అంకిత భావంతో సేవలం దించాలని సూచించారు. ఇద్దరు అధికారులు ఆదిలాబాద్ జిల్లాకు కేటాయించడం జరిగిందని తదుపరి పోస్టింగులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను మండలంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రం లోని శ్రీ భక్త మార్కండేయ ఆలయం వద్ద పద్మశాలి కుల భాంధవులందరు బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మండల పద్మశాలి, బిసి సంఘ నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజాంకు వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడని, 1952లో ఆసిఫాబాద్ నుంచి ఎన్నికై హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత శాసనసభ్యుడిగా నుంచి ఎన్నికై 1971వరకు శాసనసభ్యునిగా కొనసాగాడని నిఖార్సయిన తెలంగాణ వాది అని అన్నారు. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త, ఉద్యమాలలో పాల్గొన్నాడని, రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు చెటుపల్లి గంగయ్య, పొనకల్ పట్టణాధ్యక్షులు చెటుపల్లి క్రిష్ణ, నాయకులు అయ్యోరి శ్రీనివాస్, చెటుపల్లి సత్యం, సాంబారి అంజన్న, ఆడెపు లక్ష్మినారాయణ, బైరి లక్ష్మినారాయణ, నరేందర్, కందుల రమేష్, రాజమౌళి, గోనె సత్యం, బాలిన మదు, రాము, పోతు వేణు, రాజు లసెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ



**నిర్మల్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని విశ్వనాథ్ పేట్ కాలనీలో రూ.22.77 లక్షలతో శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. అందకు ముందు ఆయన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.



## స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఓడించండి

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
ప్రజా వ్యతిరేక, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రం లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు లంకా రాఘవులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ఎలా ప్రజలు మోసం చేస్తుందని, మత రాజకీయాలు చేస్తుందనే అంశాలను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే ఇప్పటివరకు దానిని అమోదించకుండా నిర్లక్ష్యం చేయడం ఇది బీసీ లను బీజేపీ పార్టీ అవమానించడమేనని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ(ఎం) స్వతంత్రంగా పోటీ చేస్తుందని వెల్లడించారు. ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించి ప్రజా సమస్యలపై పోరాడే పార్టీని బలపరచాలని కోరారు.

**ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం..**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్.టీ తగ్గింపు పేరుతో ఉత్సవాలు చేయడం విడ్డురమని హెద్దేవా చేశారు. ఎనిమిది ఏండ్ల పాటు ప్రజలను టాక్స్ ల పేరుతో దోపిడీ చేసి, ప్రజల నిత్య జీవనంపై తీవ్ర దెబ్బ కొట్టి ఇప్పుడు పూర్తి స్థాయిలో వాటిని రద్దు చేయకుండా సంబరాలపేరుతో ప్రజలను మభ్య పెడుతుందని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్ అమలుకు అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంట్‌కు పంపిందన్నారు. రాష్ట్ర పతి, గవర్నర్‌కు పంపిన కూడా కేంద్రం ఒత్తిడి తెచ్చి బీసీలకు 42 శాతం రానివ్వకుండా అడ్డుకుందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర నాయకులు శోభన్, రమేష్, జిల్లా కార్యదర్శి మల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు రాఘవులు, సచిన్, కిరణ్, నాయకులు దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు మంజుల పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అవగాహన అవసరం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
క్షయవ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలని క్యాతనపల్లి మున్సిపాలిటీ కమీషనర్ రాజు అన్నారు. మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని రెండోవ వార్డులో ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా మున్సిపాలిటీ కమీషనర్ రాజు ఈ కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి జాహ్నవి మాట్లాడుతూ క్షయ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంవల్ల చాలా మంది వ్యాధి భారిన పడి ఇబ్బందులు పడుతున్నారని, క్షయ వ్యాధి నిర్ధారణే, నివారణకు మార్గమని అన్నారు.వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, వ్యాధి ప్రాథమిక దశలోనే చికిత్స పొంది ప్రతిరోజు మందులు తీసుకుని, సరైన పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల రూ.వేయి చొప్పున పోషణ భత్యాన్ని అందిస్తుందని తెలిపారు.





# దేవర 2 వచ్చేస్తోంది..

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ నటించిన మాస్ యాక్షన్ డ్రామా 'దేవర' గత ఏడాది సెప్టెంబర్ 27న విడుదలై భారీ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఎన్టీఆర్ డ్యూయల్ రోల్‌లో తండ్రి దేవర, కొడుకు వరధ పాత్రల్లో ఆకట్టుకున్నారు. ఇప్పుడు, ఈ సినిమా విడుదలైన రోజు మొదటి వార్షికోత్సవం సందర్భంగా, మేకర్స్ సీక్వెల్‌ను అధికారికంగా ప్రకటించారు. 'దేవర 2' రాబోతోందన్న వార్తతో అభిమానులు ఖుషీగా ఉన్నారు. సోషల్ మీడియా వేదికగా చిత్ర బృందం, "ఒక సంవత్సరం పూర్తయింది... తీరాలపై ఆ గంభీరత మిగిలింది... ప్రపంచం గుర్తుంచుకునే పేరు #DEVARA... అది కలిగించిన భయం, ప్రేమ, ఎప్పటికీ మర్చిపోలేం. ఇప్పుడు #Devara2కి సిద్ధమవ్వండి," అంటూ పోస్టర్‌ను షేర్ చేశారు. మొదటి భాగం చివరలో వచ్చిన క్లిఫ్‌హ్యాంగర్ సీక్వెన్స్ వచ్చే అవకాశం ఉందని అప్పుడే చెప్పింది. దర్శకుడు కొరటాల శివ, ఎన్టీఆర్ ఇద్దరూ గతంలోనే రెండవ భాగం గురించి హింట్ ఇచ్చారు. ఇప్పుడు అది అధికారికంగా నిర్ధారించడంతో, ప్రేక్షకుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. 'దేవర'తో జాన్వీ కపూర్, సైఫ్ అలీ ఖాన్ తొలిసారి తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఈ సినిమాలో ప్రకాశ్ రాజ్, శృతిమరాఠే, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, నరైన్, కలైయరసన్, మురళీ శర్మ లాంటి నటులు కూడా కీలక పాత్రల్లో కనిపించారు. ఇప్పుడు ఎన్టీఆర్, వార్ 2 తర్వాత, మళ్లీ దేవర పాత్రలోకి రావడానికి సిద్ధమవుతున్నారు. రెండో భాగంలో మరింత మాస్ యాక్షన్, ఎమోషనల్ డ్రామాతో సినిమాను తెరకెక్కించనున్నారు.



# హర్రర్ కామెడీ యూనివర్స్‌లోకి శ్రద్ధా కపూర్

బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ అభిమానులకు ఓ సర్ప్రైజ్ ఇచ్చారు. మడ్డోక్ ఫిలింస్ రూపొందించిన తాజా సినిమా 'థమ్మా' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో, శ్రద్ధా కొత్త ప్రాజెక్ట్‌ని అధికారికంగా ప్రకటించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, 'ఛోటి స్త్రీ' అనే అనిమేటెడ్ చిత్రం త్వరలో థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా ప్రత్యేకత ఏమిటంటే, ఇది చిన్న పిల్లలు, కుటుంబం మొత్తం కలిసి ఎంజాయ్ చేయగల కామెడీ & అడ్వెంచర్ ఎంటర్టైనర్‌గా రూపొందుతోంది. మునుపటి మడ్డోక్ హర్రర్ కామెడీ సినిమాలు భయాన్ని కలిగించేలా ఉంటే, ఈసారి మేకర్స్ పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఫోకస్ చేశారు. 'ఛోటి స్త్రీ' అనేది శ్రద్ధా కపూర్ నటించిన ఓ ఫేమస్ పాత్రకు సంబంధించిన బ్యాక్‌స్టోరీ ఆధారంగా తెరకెక్కుతోంది. దీన్ని మడ్డోక్ హర్రర్ కామెడీ యూనివర్స్‌ భాగంగా రూపొందిస్తున్నారు. ఈ యూనివర్స్ 2018లో విడుదలైన బ్లాక్‌బస్టర్ 'స్త్రీ' సినిమాతో ప్రారంభమైంది. తర్వాత 'రూహి', 'భేడియా', 'ముంజ్యా' వంటి సినిమాలు కూడా ఈ యూనివర్స్‌లో వచ్చాయి. తాజా సమాచారం ప్రకారం, 'ఛోటి స్త్రీ' కథ చివర్లో స్త్రీ 3కు డైరెక్ట్‌గా కనెక్ట్ అవుతుంది. అంటే ఈ అనిమేటెడ్ సినిమా చివరలో లైవ్ యాక్షన్ సీన్ ద్వారా స్త్రీ 3 కథలోకి మారుతుంది. ఇది ప్రేక్షకులకు మరింత ఆసక్తిని కలిగించనుంది. 'స్త్రీ 3' సినిమా విడుదలకి ఆరు నెలల ముందు 'ఛోటి స్త్రీ' రాబోతోంది. ప్రొడ్యూసర్ దినేష్ విజన్ మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్ట్‌ను దర్శకుడు అమర్ కౌశిక్, రచయిత నిరన్ భట్ చాలా కొత్తగా డిజైన్ చేశారు. ఇది హర్రర్ కామెడీ యూనివర్స్‌లో మళ్లీ కొత్త అధ్యాయానికి తెరలేపుతుంది" అన్నారు. మడ్డోక్ ఫిలింస్ తదుపరి సినిమా 'థమ్మా' అక్టోబర్ 21, 2025న విడుదల కానుంది. కాగా, 'స్త్రీ 2' ఇప్పటికే 2024లో రూ.500 కోట్ల క్లబ్‌లో చేరి హిందీలో ఏడాది పెద్ద హిట్‌గా నిలిచింది.



# డైరెక్టర్ గా వరలక్ష్మి శరత్ కుమార్..

హనుమాన్ సినిమా నటి వరలక్ష్మి శరత్‌కుమార్ ఇప్పుడు తన సినీ ప్రయాణంలో కొత్త మలుపు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు నటి గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన వరలక్ష్మి, ఇప్పుడు దర్శకత్వం, నిర్మాతగా కూడా అడుగుపెడుతున్నారు. తన సోదరి పూజ శరత్‌కుమార్‌తో కలిసి వారు 'దోస డైరీస్' అనే కొత్త నిర్మాణ సంస్థను ప్రారంభించారు. 'సరస్వతి'గా వరలక్ష్మి శరత్‌కుమార్.. ఈ బ్యానర్‌లో మొదటి చిత్రం పేరే 'సరస్వతి'. ఈ సినిమాను రివేంజ్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. టైటిల్‌లోని 'I' అక్షరాన్ని ఎరుపు రంగులో చూపిస్తూ సినిమా థ్రిల్లింగ్ టచ్‌ను ముందుగానే హింట్ ఇచ్చారు. కథలో మిస్టరీ, ఉత్కంఠ ఉండబోతుందని అర్థమవుతోంది. ఈ ప్రాజెక్టుకు ప్రవీణ్ డేనియల్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పని చేస్తున్నారు. ఈ సినిమాలో వరలక్ష్మి ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. అలాగే ఫేమస్ యాక్టర్స్ ప్రకాశ్ రాజ్, ప్రియమణి, నవీన్ చంద్ర కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమాకి టెక్నికల్ టీమ్ కూడా చాలా బలంగా ఉంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీని ఏ.ఎం. ఎడ్విన్ సాకే చేస్తున్నారు. ఎడిటింగ్ బాధ్యతలు వెంకట్ రాజెన్ చూస్తున్నారు. ఆర్ట్ డైరెక్షన్‌ను సుధీర్ మాచర్ల చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. కథ, నటీనటులు, టెక్నికల్ టీం ఇలా అన్నింటిని బట్టి చూస్తే 'సరస్వతి' సినిమా ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇవ్వబోతుందని తెలుస్తోంది.



# 'కాంతార చాప్టర్ 1' టికెట్ రేట్ల పెంపు కు లైన్ క్లియర్..

సెన్సేషనల్ హిట్ కాంతారాకి ప్రీక్వెల్‌గా తెరకెక్కుతున్న కాంతారా చాప్టర్ 1'సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. రిషబ్ శెట్టి(Rishab Shetty) స్వీయ దర్శకత్వంలో, హీరోగా నటిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 2, 2025న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదలకానుంది. తెలుగు ప్రేక్షకుల్లో ఈ సినిమాపై స్పెషల్ ఇంట్రెస్ట్ ఉండటంతో, తెలుగు వెర్షన్‌కు భారీ విడుదలను ప్లాన్ చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో ఈ సినిమాకి టికెట్ ధరలు రూ. 50 పెరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు త్వరలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత కథానాయికగా నటించగా, బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య విలన్ పాత్రలో కనిపించబోతున్నారు. అలాగే జయరాం, ప్రమోద్ శెట్టి, ప్రకాశ్ థుమినాడ్ వంటి నటులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. హోంబలే ఫిలింస్ సంస్థ నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు. ఇది గ్రామీణ నేపథ్యం, దేవతల తత్వం, మరియు ఫోక్ కల్చర్‌ను మిళితం చేసిన పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా రూపొందింది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. సినిమా సెన్సార్ పూర్తయ్యి U/A 16+ సర్టిఫికేట్ను పొందింది. రన్‌టైమ్ సుమారు 168 నిమిషాలు. సెప్టెంబర్ 28న హైదరాబాద్ JRC కన్వెన్షన్ సెంటర్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. ఈ ఈవెంట్‌కు జూనియర్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానుండటం విశేషం. దర్శకుడు రిషబ్ శెట్టి ఎన్టీఆర్‌కు పెద్ద అభిమాని కావడం వల్ల ఆయన్ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఎన్టీఆర్ హాజరుతో ఈ ఈవెంట్‌కు మరింత హైప్ ఏర్పడనుంది.

# 'కొత్త లోక'కి సీక్వెల్ వచ్చేస్తోంది..

ఈ మధ్య చిన్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద విశేషంగా అలరిస్తున్నాయి. పెద్ద స్టార్ కాస్ట్ లేకపోయినా, కథలో ఉన్న బలంతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. తాజాగా మలయాళంలో వచ్చిన 'లోక Chapter 1: చంద్ర' అనే చిత్రం ఇదే విషయాన్ని మరోసారి నిరూపించింది. కళ్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సూపర్ హీరో సినిమా ₹30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, కేవలం కొన్ని రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించి భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ డోమినిక్ అరుణ్ రూపొందించిన ఈ సినిమా 11 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ₹185 కోట్లు వసూలు చేసి సంచలనంగా మారింది. ప్రస్తుతం ₹200 కోట్ల క్లబ్‌కి చేరబోతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇండియాలోనే కాదు ఓవర్సీస్ మార్కెట్ లోనూ సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది. అక్కడ $10మిలియన్ల (₹91 కోట్లు) వసూళ్లను రాబట్టింది. తెలుగులో ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ విడుదల చేసింది. ఈ చిత్రం ఘన విజయం సాధించడంతో, ఇప్పుడు మేకర్స్ సీక్వెల్‌ను ప్రకటించారు. తాజాగా 'లోక Chapter 2' అనే టైటిల్‌తో కొత్త సినిమా అనౌన్స్ చేశారు. ఈ సారి కథ నాయకుడిగా తోవినో థామస్ నటించనున్నాడు. డైరెక్టర్‌గా మళ్లీ డోమినిక్ అరుణ్ కొనసాగుతారు. దుల్కర్ సల్మాన్ ఈ స్పెషల్ అనౌన్స్ మెంట్ ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ, తాను తోవినోతో చేసిన సరదా సంభాషణతో కూడిన ప్రోమోను విడుదల చేశారు. ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్‌గా జేక్స్ బీజాయ్ పనిచేయనున్నాడు. షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. అయితే రిలీజ్ డేట్ ఇంకా అనౌన్స్ చేయలేదు. మొదటి భాగానికి వచ్చిన క్రేజ్‌కి మించి ఈ సీక్వెల్ ఎలా ఉంటుందో అని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.





### కాత్యాయని అవతారంలో

## సరస్వతీ అమ్మవారు

**ముథోల్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో శారదీయ (దసరా) శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నయి. శనివారం ఆరవరోజు కాత్యాయని అవతారంలో సరస్వతీ అమ్మవారు దర్శనం ఇచ్చారు. కాత్యాయని 'కత్య అనే రుషి తనకు పార్వతీ మాత కుమర్తెగా జన్మించాలని తపస్సు చేస్తే అతనికి కూతురుగా జన్మించింది. అందుకే కాత్యాయని అనే పేరు వచ్చింది. మహిషాసురున్ని వధించడానికి బ్రహ్మ విష్ణు మహేశ్వరులు తమ తేజస్సుల అశంతో దేవిని సృష్టిస్తారు. మొట్టమొదట ఈ కాత్యాయనిని మహర్షి పూజిస్తారు. ఈమె ఆశ్వయుజ శుక్లసప్తమి, అష్టమి, నవమి తిథుల్లో పూజలందుకుని విజయదశమినాడు మహిషాసురుణ్ని వధిస్తుంది. ఈమె స్వరూపం, దివ్యం, భవ్యమూ, బంగారు వన్నెతో మెరుస్తూ ఉంటుంది. నాలుగు భుజాలతో కుడిచేతులలో అభయముద్రనూ, వరదముద్రనూ కలిగి ఉంటుంది. కాత్యాయనీ అమ్మవారికి అర్చకులు వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో పూజలు చేసి అమ్మవారికి రవ్వ కేసరి, అల్లం గారెలు నైవేద్యంగా సమర్పించారు. తెలంగాణ, మహారాష్ట్ర నుండి వచ్చిన భక్తులు అమ్మవార్లను దర్శించుకొని తమ చిన్నారులకు ఆలయ సన్నిధిలోని అక్షరాబ్యాస మండపంలో ఆలయ అర్చకులచే అక్షరాబ్యాస పూజలు జరిపించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**సారంగాపూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంతో పాటు ఆయాగ్రామలోని పద్మ శాలి సంఘ భవనాల్లో శనివారం అచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### క్షయ వ్యాధిగ్రస్తులకు

## పౌష్టికాహారం కిట్ల పంపిణీ

**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్షయ వ్యాది గ్రస్తులకు ఆర్వోడబ్ల్యూఎస్ ఎన్జీవో స్వచ్ఛంద వారి ఆధ్వర్యంలో, మండల ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఉమాశ్రీ డా॥సుధాకర్ నాయకులు పౌష్టికాహార కిట్లను అందజేశారు. పౌష్టికాహార కిట్లను క్షయ వ్యాధిగ్రస్తులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ సురేష్, రాంబాబు, పోచన్న పాల్గొన్నారు.



# ఎంపిటీసీ, సర్పంచ్ స్థానాల కోసం రిజర్వేషన్లు కేటాయింపు



### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి వివరాలు సమర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావుతో కలిసి మంచిర్యాల డివిజన్ పరిధిలోని 9 మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాల కొరకు ఎస్.సి., ఎస్.టి., బి.సి., జనరల్ రిజర్వేషన్లకు కేటాయింపు జరిగిందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ స్థానాల కేటాయింపులో భీమారం మండలంలో2 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 2 జనరల్ స్థానాలు, చెన్నూరు మండలంలో 2 ఎస్.టి., 11 ఎస్.సి., 12 బి.సి., 5 జనరల్ స్థానాలు, దండేపల్లి మండలంలో 11 ఎస్.టి., 4 ఎస్.సి., 9 బి.సి., 6 జనరల్ స్థానాలు, హాజీపూర్ మండలంలో 4 ఎస్.టి., 3 ఎస్.సి., 3 బి.సి., 2 జనరల్ స్థానాలు, జైపూర్ మండలంలో 1 ఎస్.టి., 8 ఎస్.సి., 8 బి.సి., 3 జనరల్ స్థానాలు, జన్నారం మండలంలో 9 ఎస్.టి., 6 ఎస్.సి., 10 బి.సి., 4 జనరల్ స్థానాలు, కోటపల్లి మండలంలో 3 ఎస్.టి., 12 ఎస్.సి., 12 బి.సి., 4 జనరల్ స్థానాలు, లక్షెట్టిపేట మండలంలో 2 ఎస్.టి., 4 ఎస్.సి., 7 బి.సి., 5 జనరల్ స్థానాలు, మందమర్రి మండలంలో 2 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 1 జనరల్ స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం.పి.టి.సి. స్థానాల కేటాయింపులో భీమారం మండలంలో 1 ఎస్.టి., 1 ఎస్.సి., 2 బి.సి., 1 జనరల్ స్థానాలు, చెన్నూరు మండలంలో 1 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 1 జనరల్ స్థానాలు, దండేపల్లి మండలంలో1 ఎస్.టి., 3 ఎస్.సి., 6 బి.సి, 4 జనరల్ స్థానాలు, హాజీపూర్ మండలంలో 1 ఎస్.టి, 2 ఎస్.సి, 3 బి.సి. స్థానాలు, జైపూర్ మండలంలో 4 ఎస్.సి., 4 బి.సి., 2 జనరల్ స్థానాలు, జన్నారం మండలంలో 2 ఎస్.టి., 4 ఎస్.సి., 6 బి.సి., 3 జనరల్ స్థానాలు, కోటపల్లి మండలంలో 1 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 1 జనరల్ స్థానాలు, లక్షెట్టిపేట మండలంలో 2 ఎస్.సి., 3 బి.సి., 3 జనరల్ స్థానాలు, మందమర్రి మండలంలో 1 ఎస్.టి., 1 ఎస్.సి., 2 బి.సి., 1 జనరల్ స్థానాలు కేటాయించడం జరిగిందని, నిబంధనల ప్రకారం మహిళలకు స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో జెడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలోని 20 జడ్పీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 8 బీసీ, 8 ఎస్టీ, 2 ఎస్సీ, 2 జనరల్ కు కేటాయించారు. ఈ మేరకు అందులో మహిళా రిజర్వేషన్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా లక్కీ డ్రా నిర్వహించారు.

**ఆదిలాబాద్ జిల్లా జడ్పీటీసీ స్థానాల వివరాలు..**

ఆదిలాబాద్ రూరల్ – ఎస్టీ (మహిళా), బేల – ఎస్టీ (జనరల్), బోథ్–ఎస్టీ (జనరల్), గుడిహత్నూర్–ఎస్టీ (జనరల్), సాత్నాల–ఎస్టీ (మహిళా), సొనాలా–ఎస్టీ (మహిళా), తలమడుగు–ఎస్టీ (మహిళా), బజార్హత్నూర్ – ఎస్టీ (జనరల్), భీంపూర్–బీసీ (మహిళా), భోరజ్ – బీసీ (మహిళా), ఇచ్చోడ–బీసీ (జనరల్), జైనథ్–బీసీ (మహిళా), మావల–బీసీ (జనరల్),నేరడిగొండ–బీసీ (మహిళా),ఉట్నూర్–బీసీ (జనరల్), సిరికొండ–బీసీ (జనరల్), నార్నూర్–ఎస్సీ (మహిళా),తాంసి–ఎస్సీ (జనరల్), గాదిగూడ జనరల్, ఇంద్రవెల్లి జనరల్ (మహిళా)

**ఆదిలాబాద్ జిల్లా ఎంపీపీ స్థానాలు..**

ఆదిలాబాద్ రూరల్..ఎస్టీ మహిళ, బజార్హత్నూర్.. ఎస్టీ జనరల్, గుడిహత్నూర్.. ఎస్టీ మహిళ, సాత్నాల.. ఎస్టీ మహిళ, సోనాల.. ఎస్టీ జనరల్, గాదిగూడ.. ఎస్టీ జనరల్, ఇంద్రవెల్లి.. ఎస్టీ జనరల్, నార్నూర్.. ఎస్టీ జనరల్, ఉట్నూర్.. ఎస్టీ మహిళ, తలమడుగు.. ఎస్సీ మహిళ, తాంసి.. ఎస్సీ జనరల్, భీంపూర్.. బీసీ జనరల్, భోరజ్.. బీసీ మహిళ, బోథ్.. బీసీ మహిళ, ఇచ్చోడ.. బీసీ మహిళ, మావల.. బీసీ జనరల్, నేరడిగొండ.. బీసీ జనరల్, సిరికొండ.. బీసీ జనరల్, బేల.. జనరల్, జైనథ్..జనరల్ మహిళ.

## తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం





**మంచిర్యాల, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పిస్తూ ప్రకృతిలో లభించే పూలను బతుకమ్మగా పేర్చి దేవతగా పూజించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ సతీమణి స్వస్తిక, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ మహిళ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి రోజుకు ఒక తీరుగా పూజించి ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పించడం ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ వేడుక అని అన్నారు. మహిళలందరూ కలిసి సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి నృత్యం చేసి అందరిలో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.






## మహా చండీయాగం

**మంచిర్యాల, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

దేవి శరన్నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శనివారం పాత మంచిర్యాల రామలింగేశ్వర ఆలయంలో మహా చండీయాగం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు అరుణ్ శర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులు 27 హోమ గుండాలలో యాగాన్ని 108 జంటలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామాలయం శివాలయం ఆలయ కమిటీ యాగ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భవానీలు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో షాహిద్ భగత్ సింగ్ 148వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో భగత్ సింగ్ 148వ జయంతి వేడుకలు బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ వద్ద మహనీయుల విగ్రహాల దగ్గర (సావిత్రిబాయిపూలే ఏడ్యూకేషనల్ సెంటర్ వద్ద నిర్వహించారు. స్వాతంత్రం కోసం భగత్ సింగ్ ప్రాణత్యాగం చేశాడని కొనియాడారు.



# ఏటీసీలో నైపుణ్యంతో కూడిన శిక్షణ

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా - ఉట్నూర్‌లో ఏటీసీ కేంద్రం ప్రారంభం**



**ఉట్నూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ఆధునిక సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తుందని, ఇందులో భాగంగా ఉట్నూర్ కేంద్రంలో ఆధునిక సాంకేతిక కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ క్రమంలో ఉట్నూర్ మండల కేంద్రంలోని కొము రంభీమ్ ప్రాంగణంలో గల పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ.) ఆవరణలో 40 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఉట్నూర్ కేంద్రంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించడం స్థానిక యువతకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో పోటీ పడాలని విద్యార్థులకు సూచించారు. డిగ్రీ డిప్లొమా మాత్రమే కాకుండా విజ్ఞానానికి కావలసిన ఇంజనీరింగ్ చదివేందుకు ఏటీసీలో నూతన అధునా తన యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నట్లయితే సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ తరఫున సమకూర్చేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. 5 కోట్ల రూపాయలతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణం పూర్తి చేయగా విద్యార్థులకు శిక్షణ సౌకర్యాలు కల్పించేందుకు కావలసిన పరికరాలు, యంత్రాలు ఇతర ఏర్పాట్ల కోసం 35 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని పీవో తెలిపారు. రాష్ట్రంలోని 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు కేటాయించగా టాటా టెక్నాలజీ సంస్థ వారు 2 వేల 400 కోట్ల రూపాయల కేటాయించి తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఆధునిక శిక్షణ అవకాశాలు కల్పించి ఉపాధి పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆధునాతన పద్ధతితో శిక్షణను అందించే ఏటీసీలను విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకు ని ఆధునిక సాంకేతికతతో వృత్తి విద్యలో నైపుణ్యం సాధించి ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏటీసీ ఇంచార్జీ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరి పంటను పరిశీలించిన ఏఈఓ

**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

జన్నారం వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలను రైతులు తప్పకుండా పాటించాలని పోన్కల్ క్లస్టర్ ఏఈఓ త్రిసంధ్య అన్నారు. శనివారం పోన్కల్ గ్రామశివారులో రైతులు వేసిన వరి పంటను పరిశీలించారు. రైతులకు ఇటీవల నాణ్యమైన విత్తనం ప్రతి రైతుకు అనే పథకంలో భాగంగా వరి విత్తనాలు అందజేశామన్నారు. ఆ విత్తనాలతో వేసిన వరి పంట ఎదుగుదశలో ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ త్రిసంధ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతూ

## బాలిక మృతి

**దహెగాం, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**



కడుపునొప్పితో బాధపడుతూ 25న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన బాలిక చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఐనం గ్రామానికి చెందిన కంబాల అంజలి(17)నాలుగేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతోంది. గురువారం నొప్పి తీవ్రం కావడంతో భరించలేక పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే దహెగాంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యుల సూచన మేరకు బెల్లంపల్లి, మంచిర్యాలకు తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి కంబాల శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతు న్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

### ధమ్మచక్ర పరివర్తనకు

## ప్రత్యేక రైళ్లు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

ధమ్మ చక్రప్రవర్తన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రయాణికుల అధిక రద్దీ దృష్ట్యా నాందేడ్ రైల్వే డివిజన్ ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. నాందేడ్-నాగ్‌పూర్ నడుమ 07085/07086 రైలు సర్వీసులను అక్టోబర్ 1,2 తేదీల్లో నడపనున్నట్లు డివిజన్ అధికారులు తెలిపారు. అదిలాబాద్ మీదుగా వెళ్తుందని వివరించారు.

**కాగజ్‌నగర్ మీదుగా మరో ప్రత్యేక రైలు...**

దక్షిణ మధ్య రైల్వే ధమ్మ పరివర్తన దివస్‌లో భాగంగా అక్టోబర్ 1 నుంచి కాగజ్‌నగర్ మీదుగా ప్రత్యేక రైలును నడుపనున్నట్లు రైల్వే అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీదర్-అజ్ని, అజ్ని-బీదర్ ప్రత్యేక రైలు జహీరాబాద్, వికారాబాద్, లింగంపల్లి, సికింద్రాబాద్, చర్లపల్లి, జనగాం, కాజీపేట్, పెద్దపల్లి, మంచిర్యాల, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లర్షా రైల్వేస్టేషన్లలో హాల్టింగ్ ఉంటుందని పేర్కొన్నారు.

### ఎవరికి చెప్పుకోలేక.. వేధింపులు

## భరించలేక విద్యార్థిని ఆత్మహత్య

### కేసు నమోదు చేసిన పోలీసులు


**దండేపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

ప్రేమ వేధింపులు భరించలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై తహసీనొద్దీన్, బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు మండలంలోని పెద్దపేటకు చెందిన బొడ్డు ఐశ్వర్య (17) దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఇదే కాలేజీలో చదువుతున్న కొండాపూర్‌కు చెందిన కండ్లపెల్లి అజయ్ కొద్దిరోజులుగా తనను ప్రేమించాలని వెంటపడి వేధిస్తున్నాడు. అందుకు బాలిక ఒప్పు కోకపోవడంతో ఈనెల 24న కళాశాలలోనే ఇద్దరి మధ్య గొడవ జరిగింది. విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పి బాధపడింది. 25న బాత్రూంకు వెళ్లి వాంతులు చేసుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఏమైందని అడిగితే గడ్డిమందు తాగానని చెప్పింది. వెంటనే లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు కరీంనగర్‌కు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. అజయ్ వేధిం పులు భరించలేకనే తన కూతురు తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిందని, అతనిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తండ్రి బొడ్డు అంజయ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెల్లడించారు.




(ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్)

**మనం తీసుకునే ఆహారాల వల్లే శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంటాయి. మంచి కొవ్వు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందుతాయని.. చెడు కొలెస్ట్రాల్ వల్ల అర్థరైటిస్, గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆరోగ్యంగా ఉండాలంటే దీనిని తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం ఈ ఆహార పదార్థాలను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.**



» ఓట్స్, చిరుధాన్యాలు, నట్స్, బార్లీని ఆహారంలో చేర్చుకొంటే చెడు కొలెస్ట్రాల్ సమస్య దరి చేరదని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉండే బెటా గ్లూకాన్ శరీరంలో పేరుకొన్న చెడు కొలెస్ట్రాల్‌ను పోగొడుతుందని వెల్లడిస్తున్నారు. ఉదయం అల్పాహారంగా ఓట్స్‌తో చేసే పదార్థాలను పండ్ల ముక్కలతో కలిపి తీసుకొంటే మంచిదని సూచిస్తున్నారు. అలాగే ప్రొటీన్లు, పీచు పుష్కలంగా ఉండే బీన్స్, బఠాణీలు, రాజ్మాతో చేసే వంటకాలు రక్తపోటును అదుపులో ఉంచుతాయని వివరిస్తున్నారు. హృద్రోగానికి కారణమయ్యే కొలెస్ట్రాల్‌గా మారే చెడు కొవ్వును తగ్గిస్తాయని అంటున్నారు. ఇంకా పీచు, ఖనిజలవణాలు పుష్కలంగా ఉండే గింజ ధాన్యాలు, శనగలు, బాదం, వేరుశనగ, అక్రోట్లు రోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలని తెలిపారు. వీటితో శరీరానికి మంచి కొలెస్ట్రాల్ అందుతుందని పేర్కొన్నారు.



**పండ్లు :** యాపిల్, ద్రాక్ష, స్ట్రాబెర్రీలతోపాటు అవకాడో, నారింజ, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో మెండుగా ఉండే పెక్టిన్.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని తెలిపారు. ఇంకా సోయా పాలను అల్పాహారంతో కలిపి తీసుకొంటే ఈ సమస్యకు దూరంగా ఉండొచ్చని వెల్లడిస్తున్నారు. బ్లూబెర్రీస్, అరటి, స్ట్రాబెర్రీస్‌లోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని కొవ్వును పెరగకుండా సమన్వయం చేస్తాయని వివరిస్తున్నారు. ఇందులో పీచుతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ



ఇన్‌ఫ్లమెటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయని.. ఇవి రక్తసరఫరాను మెరుగ్గా ఉంచుతాయని చెబుతున్నారు. ఫలితంగా కొలెస్ట్రాల్ పేరుకోకుండా కాపాడి హృద్రోగాలు, బ్రెయిన్ స్ట్రోక్స్ రాకుండా పరిరక్షిస్తాయని వెల్లడిస్తున్నారు.

**చేపలు :** చేపల్లో పుష్కలంగా ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ రక్తంలో గడ్డలు ఏర్పడకుండా చేయడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయని తెలిపారు. అందుకే వారానికి కనీసం రెండు లేదా మూడుసార్లు చేపలు తినాలని సూచిస్తున్నారు. ఇంకా కనోలా నూనె, అవిసెగింజలు, వాల్‌నట్స్ వంటివీ చెడు కొలెస్ట్రాల్‌ను దరిచేరనివ్వని అంటున్నారు. దీంతో పాటు వంటల్లో వెజిటబుల్ ఆయిల్స్ వినియోగం మంచిదని వివరిస్తున్నారు.



**వెల్లుల్లి :**



» ఇందులో ఉండే అల్లిసిన్ అనే రసాయనం చెడు కొలెస్ట్రాల్‌ను పెరగకుండా నియంత్రిస్తుందని అంటున్నారు. ఇంకా శరీరంలో అనవసరంగా పేరుకుపోయే కొవ్వును ఇది కరిస్తుందని.. ఫలితంగా హృద్రోగాలకూ దూరంగా ఉండొచ్చని చెబుతున్నారు. రోజూ పరగడుపున రెండు వెల్లుల్లి రెబ్బలను నమిలి మింగితే ఎన్నో ప్రయోజనాలు అందుతాయని వెల్లడిస్తున్నారు.

» "తాజా పండ్లు, కూరగాయలు, ఓట్స్ లో పీచు అధికంగా ఉంటుంది. ఇవి ఆహారం ద్వారా వెళ్లే కొవ్వు శరీరంలోకి చేరి పేరుకు పోకుండా ఉంటుంది. సోయాలో ఉండే గుణాలు చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తాయి. పప్పులు, చిక్కుళ్లు తీసుకోవడం ద్వారా నీటిలో కరిగే పీచును ఎక్కువగా పొందవచ్చు. ఇది రక్తంలో కొవ్వును బయటకు తీసుకువచ్చేలా చేస్తుంది."

– డాక్టర్ మధులిక ఆరుట్ల,
పోషకాహార నిపుణులు



# బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి అన్నారు. శనివారం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూగార్డెన్‌లో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ రాజర్షి షా హాజరై బతుకమ్మలకు పూజలు చేశారు. కోలాటమాడి సందడి చేశారు. ఇందులో డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావు పాటిల్, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అధికారికంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఉయ్యాల పాటలు హోరెత్తాయి. ఎస్టీయూ భవన్‌లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రెయినీ కలెక్టర్ సలోని చాబ్రా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక అని, పర్యావరణానికి మేలు చేసే పూలతో చేసే ఈ వేడుక ప్రకృతిని కాపాడే ప్రాముఖ్యతను తెలుపుతుంది అన్నారు. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ అని పేర్కొన్నారు. ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో అసిస్టెంట్ కమిషనర్ వై.హిమశ్రీ, వివిధ శాఖల ఉద్యోగులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.





## ఇద్దరు ఆర్డీసీసీ
# రికవరీ ఏజెంట్ల రిమాండ్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** రూరల్ డెవలప్మెంట్ క్రెడిట్ కార్పొరేషన్‌కు చెందిన ఇద్దరు ఏజెంట్లు ప్రజల డబ్బులను రూ.12.50 లక్షలు కాజేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. శనివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. 2017లో ప్రభుత్వ అనుమతితో ఆర్ డీసీసీని ప్రారంభించారని, 2021-22లో 600 మందికిపైగా రైతులకు పంట రుణాలు మంజూరు చేశారన్నారు. తాంసి మండలంలోని హస్నాపూర్‌కు చెందిన కొండూరి రాకేందర్ రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తూ రైతుల వద్ద వసూలు చేసిన రూ.4 లక్షలతో పాటు సొసైటీకి చెందిన రూ.4.50 లక్షలు వాడుకున్నాడన్నారు. రాగం రమేశ్ 2022 నుంచి 2023 వరకు 60 మంది రైతుల వద్ద నుంచి రూ.4లక్షలు వసూలు చేసి సంస్థకు చెల్లించలేదన్నారు. సొసైటీ అధికారు లు రుణ చెల్లింపుల కోసం రైతులను కలువగా ఏజెంట్లకు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. విచారణలో డబ్బులు వాడుకున్నట్లు ఒప్పుకు న్నారన్నారు. ఆర్ సీసీ మేనేజర్ బేలే రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

# తృటిలో తప్పిన ప్రమాదం

**కోటపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** కోటపల్లి బస్టాప్‌లో ఆర్టీసీ బస్సు వెనుక టైర్ కిందపడి మహిళ కాలి వేలుకు తీవ్రగాయమైంది. వేమనపల్లి మండలం దస్నాపూర్ గ్రామానికి చెందిన కోలా నవిషా శనివారం దస్నాపూర్‌కు వెళ్లేందుకు పెద్ద చెరువు వద్ద బస్సు కోసం వేచిచూస్తుంది. బస్సు రావడంతో ఎక్కే క్రమంలో కాలుపై నుంచి బస్సు వెళ్లడంతో గాయమైంది.

# కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లు



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** కిసాన్ కపస్ యాప్ ద్వారానే పత్తి కొనుగోళ్లు చేపట్టాలని వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ నుంచి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో శనివారం జూమ్ ద్వారా సమీక్షించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. పత్తి కొనుగోళ్లకు సం బంధించి రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునే విధానం పై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థ సీసీఐ ఈ యాప్ ద్వారానే కొనుగోళ్లు చేపడు తుందన్నారు. పంట అమ్మకానికి తేదీని ఖరారు చేసుకోవాలని, యాప్‌లో బుకింగ్ చేసుకున్న రైతులు తప్పనిసరిగా అవే తేదీల్లో విక్రయించాల్సి ఉంటుందన్నారు. రైతు వేదికల్లో ఏఈవోలు స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా చూడాలన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ స్వామి, మార్కెటింగ్ ఏడీ గజానంద్ మాట్లాడారు. జిల్లాలో ఈ ఏడాది 4.28లక్షల ఎకరాల్లో పత్తి పంటసాగైందన్నారు. 30లక్షల క్వింటాళ్ల దిగుబడి అంచ నా వేసినట్లుగా తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా మార్కెట్‌లో అన్ని సౌకర్యాలు కల్పిస్తా మని పేర్కొన్నారు. అక్టోబర్ 20వ తర్వాత పత్తి కొనుగోళ్లు చేపట్టనున్నట్లు తెలిపారు. 34 జిన్నింగ్ మిల్లులను ఏర్పాటు చేసినట్లుగా పేర్కొన్నారు. గతే డాది జిల్లాలో సీసీఐ ద్వారా 25 లక్షల క్వింటాళ్ల పత్తిని, ప్రైవేట్ ద్వారా 2.50 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 6నకిసాన్ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో టెక్నికల్ ఏవోలు శివ కుమార్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో మహిళల నిరసన



**బెజ్జూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** మంచినీటి కోసం ఖాళీ బిందెలతో బెజ్జూరు మండలం లుంబిని నగర్ గ్రామంలో రోడ్డుపై శనివారం మహిళలు బైఠాయించారు. మిషన్ భగీరథ నీరూ రాక, 10 రోజులు గడుస్తున్నా అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. సిరిపూర్. బెజ్జూర్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఎంపీడీవో బిఎస్ ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలాన్ని సందర్శించి, ట్రాక్టర్ ద్వారా మంచినీటి సరఫరా చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



# శానిటేషన్ టెండర్ రద్దు చేయాలి

**మందమర్రి, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** పట్టణ మున్సిపాలిటీలో నూతనంగా కేటాయించిన శానిటేషన్ టెండర్‌ను రద్దు చేయాలని కోరుతూ మున్సిపల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ డిఈకి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... పట్టణ శానిటేషన్ టెండర్ దక్కించుకున్న శ్రీసాయిరాం కన్స్ట్రక్షన్ సంస్థ గతంలో మున్సిపల్ పరిధిలోని నర్సరీ టెండర్ నిర్వహించి అందులో పనిచేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా బిల్లులు రాలేదని, కార్మికుల వేతనాలకు సంబంధించి వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసిన సంస్థపై చర్యలు చేపట్టి శానిటేషన్ టెండర్ రద్దు చేయాలని కోరారు.

# బిస్కెట్ షాపులో చోరీ

**ముథోల్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల గోలి బిస్కెట్ షాపులో రాత్రి చోరీ జరిగినట్లు ఎస్సై షేక్ జుబేర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షాపు వెనుక భాగంలో ఉన్న రేకులను తొలగించి లోనికి చొరబడ్డారు. రూ.10 వేల నగదును ఎత్తుకెళ్లారు. షాపు యజమాని డి. నాగోరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలి




**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)** మహనీయుల జీవిత చరిత్రలను భావితరాలకు అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందరంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, పద్మశాలి సేవా సంఘం, బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆసిఫాబాద్ జిల్లా వాసి కావడం గర్వకారణమని తెలిపారు. తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలలో పాల్గొని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి సజీవన్, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, పద్మశాలి సేవా సంఘం నాయకులు ఆంజనేయులు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం కొండాలక్ష్మ ణ్‌బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటా నికి ఎస్పీ కాంతిలాల్ పాటిల్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ అంజన్న, సీఐ రాణాప్రతాప్, బుద్దే రవీందర్, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, సీసీ కిరణ్, సూపరింటెండెంట్ ఖలీముద్దీన్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

**వాంకిడి :** మండల కేంద్రంలో లక్ష్మణ్ సేవాసదన్, పద్మశాలి సం ఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని వేడుకలను నిర్వహిచారు. కొండా లక్ష్మన్ బాపూజీ రాష్ట్ర మంత్రిగా ప్రజలకు అందించిన సేవలతో పాటు తెలంగాణ సాధనకోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.

**కెరమెరి :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా తహసీల్దార్ సంతోష్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గిర్దావర్ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది స్రవంత, విజయలక్ష్మి, కర్రయ్య, అక్బర్‌షా పాల్గొన్నారు.

**బెజ్జూరు :** బెజ్జూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో శనివారం కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.




# డామిట్ కథ అడ్డం తిరిగింది..!

▪ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి



▪ అంతా భ్రాంతియేనా..? ▪ రిజర్వేషన్లు మార్పుతో బంగపడ్డ ఆశావహులు ▪ ఆదివాసుల జిల్లాలో ఎస్టీలకు మొండిచేయి..!

▪ కొందరికి మోదం.. మరికొందరికి ఖేదం ▪ కల్లలుగా మిగిలిన కలలు ▪ సందిగ్ధంలో రాజకీయ నాయకులు ▪ రెండేళ్లుగా పెడుతున్న ఖర్చులు వృథా

▪ ఒకవైపు రిజర్వేషన్ల ఖరారు.. పూర్తి స్పష్టతత లేక మరోవైపు సందిగ్ధత ▪ ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై కోర్టును ఆశ్రయించడంతో ఉత్కంఠత

▪ జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు రిజర్వేషన్లు పూర్తి ▪ ఖరారు చేస్తూ కలెక్టర్ల ప్రకటన ▪ ఉమ్మడి జిల్లాలో నలుగురు చైర్‌పర్సన్లకు కలిసి రాని రిజర్వేషన్లు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. డెడికేషన్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచి, వార్డు మెంబర్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు శనివారం అన్ని జిల్లాల్లో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించిన అధికారులు రిజర్వేషన్ల ప్రక్రియకు తుదిరూపు ఇచ్చారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, జనరల్ రిజర్వ్ స్థానాల్లో మహిళలు పోటీ చేసే స్థానాలపై డ్రా నిర్వహించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు, ఆర్డీవో ఆధ్వర్యంలో ఎంపీటీసీ, సర్పంచి స్థానాలు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో గ్రామ వార్డు మెంబర్ల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఇలా ఓ వైపు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారవుతుండగానే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోపై కోర్టులో పిటిషన్ వేసినట్లు వార్తలు రావడం సంచలనం సృష్టించింది. ఇప్పుడు చేసిన రిజర్వేషన్లు ఉంటాయా? ఉండవా? అన్న సందిగ్ధత నెలకొన్నది.**



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రధానమైన జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థానాలకు రిజర్వ్షన్లు ఖరారయ్యాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం జీవో 9 జారీ చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు, 2024 కులగణన సర్వే ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా బీసీల జనాభా వివరాలను ఐదు రోజుల క్రితమే కలెక్టర్లకు అందించింది. ఈనెల 24వ తేదీ నాటికి సర్పంచులు, ఎంపీ టీసీలు, వార్డు స్థానాలు ఎంపీపీలు, జడ్పీటీసీల రిజర్వే షన్లను రొటేషన్ ప్రకారం ఖరారు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం సీట్లు కేటాయించాల్సి ఉండడంతో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలైన తర్వాత శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో జాబితాలు విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. డెడికేషన్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచి, వార్డు మెంబర్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు శనివారం అన్ని జిల్లాల్లో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించిన అధికారులు రిజర్వేషన్ల ప్రక్రియకు తుదిరూపు ఇచ్చారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, జనరల్ రిజర్వ్ స్థానాల్లో మహిళలు పోటీ చేసే స్థానాలపై డ్రా నిర్వహించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు, ఆర్డీవో ఆధ్వర్యంలో ఎంపీటీసీ, సర్పంచి స్థానాలు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో గ్రామ వార్డు మెంబర్ల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఇలా ఓ వైపు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారవుతుండగానే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోపై కోర్టులో పిటిషన్ వేసినట్లు వార్తలు రావడం సంచలనం సృష్టించింది. ఇప్పుడు చేసిన రిజర్వేషన్లు ఉంటాయా? ఉండవా? అన్న సందిగ్ధత నెలకొన్నది.

రిజర్వేషన్లు ఖరారయ్యాయని సంబుర పడేలోపు అవి ఉంటాయో లేదో అన్న సందిగ్ధత నెలకొనడంతో ఆశావహులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడన్న వార్త సోషల్ మీడియాలో వైరలైంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైన ఆశావహులు సర్కార్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2018 లోనే బీసీలకు 34 శా తం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేసింది. దానిపై అప్పుడున్న కాంగ్రెస్ నేతలు కోర్టుకు వెళ్లారు. దీంతో రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదనే మార్గదర్శకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో విరుద్ధంగా ఉందంటూ హైకోర్టు ఆ జీవోను రద్దు చేసింది. కాంగ్రెస్ కోర్టుకు వెళ్లడంతో 50 శాతానికి లోబడే రిజర్వేషన్లు ఖరారు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాల్సి వచ్చింది. అప్పుడు అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చేసిన కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ జీవో విడుదల చే సింది. దీంతో ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికే అమలు చేస్తున్న 27 శా తం రిజర్వేషన్లు, బీసీలకు ఇస్తున్న 42 శాతం కలిపితే రిజర్వేషన్లు 69 శాతం దాటుతుందన్న వాదన తెరపైకి వచ్చింది. దీంతో నష్ట పోయామన్న భావనలో ఉన్న ఆశావహులు చాలా మంది నిరాశలో ఉండగా, కోర్టుకు ఆశ్రయిస్తారన్న ప్రచారం జరిగింది. చివరకు రిజర్వేషన్లు ఖరారైన రోజునే హైకోర్టులో హౌజ్ మోషన్ ఫిటిషన్ దాఖలు చేశారన్న వార్తలు రావడంతో ప్రభుత్వ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**గల్లంతైన ఆశలు...**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న ప్రభుత్వ హామీపై మొన్నటి వరకు స్పష్టత లేదు. గతంలో అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ ఆ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ ఉంది. దీంతో గత నెలలో మరోసారి అసెంబ్లీ బిల్లు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు శుక్రవారం జీవోను విడుదల చేసింది. ఈ మేరకు రిజర్వేషన్లు ఖరారు చేసింది. బీసీలకు రిజర్వేషన్ల పెంపుతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేద్దామని ఆశపడిన అభ్యర్థుల ఆశలు గల్లంతయ్యాయి. ఖరారైన రిజర్వేషన్ల జాబితా చూసి కొందరు నిరాశతో వెళ్లిపోవడం కనిపించింది. జనరల్ వస్తుందనుకున్న స్థానాలు బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు వెళ్లడం పోటీ చేద్దామనుకున్న ఆశావహులకు అసంతృప్తి మిగిల్చింది. దీంతో కోర్టుకు వెళ్తామంటూ చాలా మంది బహిరంగంగానే మా ట్లాడుకోవడం శనివారం రాజకీయ పార్టీల సమావేశాల సందర్భంగా కనిపించింది. రిజర్వేషన్ల కేటాయింపుపై కొందరు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మెజార్టీ ప్రజల అభిష్టానికి అనుకూలంగా రిజర్వేషన్‌లు ఉన్నాయంటూ చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల్లో బడుగు, బలహీనవర్గాలు రాజకీయాలవైపు చూసే రోజులు వచ్చాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. హైకోర్టు ఇప్పుడు ఖరారైన రిజర్వేషన్ల అమలును అడ్డుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని, జిల్లాల్లో ఈ రోజు ఫైనల్ అయిన రిజర్వేషన్లను అనుసరించే గెజిట్ విడుదల చేయాలని కోరారు. కోర్టు తీర్పు ఏం ఇస్తుంది.. ఈ రిజర్వేషన్లు అమలవుతాయా? లేదా? అన్న దానిపై సందిగ్ధత నెలకొన్నది.

**ఆదివాసుల జిల్లాలో ఎస్టీలకు మొండిచేయి..!**

రాష్ట్రంలో అత్యధికంగా ఆదివాసులు ఎక్కువగా ఉండే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఒక్క జడ్పీ చైర్మన్ స్థానం కూడా ఆ తెగలకు ఖరారు కాకపోవడం షాక్ ఇచ్చింది. తాజాగా పంచాయతీరాజ్ శాఖ జిల్లా పరిషత్ చైర్మన్ ల స్థానాల రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది. దీని ప్రకారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు జిల్లా పరిషత్ స్థానాలు ఉండగా... జనాభా ప్రాతిపదికన అత్యధికంగా ఆదివాసులు ఉండే ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జడ్పీ స్థానాల్లో ఒకటి ఎస్టీలకు ఖరారు అవుతుందని భావించారు. కానీ ఒక్క స్థానం కూడా ఎస్టీలకు ఖరారు కాలేదు.

**ఆ నాలుగింటిలో మూడు బీసీలకే...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి నాలుగు జిల్లా పరిషత్ పీఠాలు ఉండగా... నిర్మల్ ఆసిఫాబాద్ జెడ్పి చైర్మన్ పదవులు బిసి జనరల్ కు కేటాయించారు. ఇక మంచిర్యాల జడ్పీ స్థానం బీసీ మహిళకు కేటాయించగా... ఆదిలాబాద్ జడ్పీ స్థానం జనరల్ మహిళలకు కేటాయించారు. దీంతో ఆశావహులు జడ్పి స్థానాలు దక్కించుకునేందుకు ఇప్పటినుంచి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

**స్థానిక ఎన్నికల్ని వాయిదా వేయండి...**
**తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

బీసీ రిజర్వేషన్ల పెంపుపై చట్ట ప్రకారమే ప్రభుత్వం ముందుకెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఇవ్వడం సరికాదని వ్యాఖ్యానించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం అంటూ రెడ్డి జాగృతి మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అభినందన్, జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపున సీనియర్ లాయర్లు చిక్కుడు ప్రభాకర్, మయూర్ రెడ్డి వాదనలు వినిపించగా ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి ఆన్ లైన్‌లో వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఇవ్వడం సరికాదని, అవసరమైతే స్థానిక ఎన్నికలు వాయిదా వేసుకోండి అని వ్యాఖ్యానించింది. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా విచారిస్తామని స్పష్టం చేసింది. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం తరపు నిర్ణయం చెప్పాలని ఏజీని ఆదేశించిస్తూ తదుపరి విచారణ అక్టోబర్ 8కి వాయిదా వేసింది.

## జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాల ఖరారు..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ రిజర్వేషన్‌లపై ఉత్కంఠ వీడింది. జెడ్పీ పీఠాలకు సంబంధించి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ఖరారు చేసి వివరాలు వెల్లడించింది. ఆదిలాబాద్ స్థానాన్ని జనరల్ మహిళకు కేటాయించింది. నిర్మల్ జిల్లా జడ్పీ పీఠం బీసీ జనరల్ మహిళలకు, మంచిర్యాల జిల్లా బీసీ మహిళత జనరల్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా బీసీ మహిళ జనరల్‌కు కేటాయిస్తూ శనివారం రాత్రి గెజిట్ విడుదల చేసింది. జిల్లాలో మెజార్టీ జెడ్పీటీసీ స్థానాలు ఎస్టీలు, బీసీలకు రిజర్వ్ అయ్యాయి. అయితే 2019లో ఈ స్థానం ఎస్టీలకు రిజర్వు కావడంతో రొటేషన్ విధానంలో దాన్ని మారుస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈసారి చైర్మన్ పదవి ఏ సామాజిక వర్గానికి రిజర్వ్ అవుతుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఎట్టకేలకు రిజర్వేషన్ ఖరారు కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఇక ఎన్నికలపై దృష్టి సారించనున్నాయి. జెడ్పీ పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా జెడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికపై ఫోకస్ పెట్టనున్నాయి. మరోవైపు ఆశావహులు తమ ప్రయత్నా లు ఇప్పటికే షురూ చేయగా వాటిని మరింత ముమ్మరం చేయనున్నారు. గెలుపే లక్ష్యంగా పావులు కదపనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే జిల్లాలో రాజకీయ సందడి మొదలైంది. దసరా పండుగకు ముందు రిజర్వే షన్లు స్పష్టం కావడంతో పోటీలో నిలవాలనుకునే అభ్యర్థులు చేతి చమురు వదిలించుకోక తప్పని పరిస్థితి. ప్రధానంగా యువతను ఆకట్టుకునేలా విందులు, వినోదాలతో ముంచెత్తనున్నారు.





# అమ్మ బైలెల్లినాదో.. తల్లీ బైలెల్లినాదో..!

- గంగమ్మ చెంతకు.. పోచమ్మ తల్లి ఆభరణాలు
- అడుగడుగునా అమ్మవారికి నీరాజనాలు
- సాంగ్వి బయల్లెల్లిన అమ్మవారి ఆభరణాలు
- రాత్రి సాంగ్విలో జనజాతర మహోత్సవం
- పోలీస్ బలగాల మధ్య సాగనున్న మహోత్సవం
- వేల సంఖ్యలో తరలివస్తున్న జనం..
- అడెల్లిలో ఘనంగా ప్రారంభమైన గంగనీళ్ల జాతర



**సారంగాపూర్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన అడెల్లి మహాపోచమ్మ గంగ నీళ్ల జాతర శనివారం ఆభరణాల తరలింపుతో ప్రారంబమైంది. ఆలయ సేవాదారులు ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కాలినడకన తన సోదరి అయిన గంగామాత (గంగానది) చెంతకు తరలించారు. ఆయా గ్రామా ల్లో మహిళలు మంగళహారతులుపట్టి గ్రామ పొలిమేర వరకు సాగనంపారు. ఇలా సారంగాపూర్ మండలంలోని అడెల్లి, సారంగాపూర్, యాకర్పెల్లి, వంజర్, ప్యారమూర్, దిలావర్‌పూర్ మండలంలోని మాడేగాం, దిలావర్‌పూర్, బన్సపెల్లి, కంజర్, మల్లాపూర్ మీదుగా సాంఘ్వి గ్రామా నికి చేరుకున్నాయి. సాయంత్రం సాంగ్వి పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆదివారం తెల్లవారు జామున గ్రామ సమీపంలోని గోదావరినదిఒడ్డున ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడినుంచి మళ్లీ ఆయా గ్రామాల మీదుగా అడెల్లి మహాపోచమ్మ ఆలయానికి ఆభరణాలు తరలించి అమ్మవారికి అలంకరించిన అనంతరం ప్రత్యేక పూజలతో జాతర ముగుస్తుంది.

**అడుగడుగునా నీరాజనం...**

అమ్మవారి ఆభరణాలను ఆయా గ్రామాల మీదుగా తరలించే క్రమంలో అన్ని గ్రామాల్లోనూ ప్రజలు అమ్మవారి ఆభరణాలను నెత్తిన పెట్టుకున్న సేవదారులు కాళ్లను కడిగి అమ్మవారి ఆభరణాలకు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి బంగారం (పసుపు) సమర్పించారు. ఇదే పసుపును తీసుకుని నుదుట ధరించేందుకు భక్తులు బారులు తీరారు. గంగపుత్రులు వలలతో గొడుగులు, చాకలి వారు అమ్మవారి బొట్టు నేలరాలకుండా దారిపొడవునా బట్టలు పరుస్తూ అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఇక సఫాయి కార్మికులు పొరపాటున నేలరాలిన అమ్మవారి బొట్టును ఎవరూ తొక్కకుండా శుభ్రం చేస్తూ అమ్మవారిని అనుసరిస్తూ గోదావరికి తరలివెళ్లారు.

**తరలివచ్చిన అశేష భక్తజనం...**

అడెల్లి పోచమ్మ ఆభరణాలను గంగానదిలో శుభ్రం చేసేందుకు వెళ్తున్న తరుణంలో చుట్టు పక్కల గ్రామాలతో పాటు ఆయా మండలాలు, జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో గోదావరికి గడముంతలతో కాలినడకన తరలివెళ్లారు. ఆభరణాల శుద్ధి పూజా కార్యక్రమాల అనంతరం అక్కడే గోదావరి నదిలో స్నానాలు ఆచరించి పవిత్ర గోదావరి జలాలను తమ వెంట తెచ్చుకున్న గడముంతల్లో తీసుకుని వెళ్తారు. ఈజలాలు ఇళ్లలో, పంటపొలాల్లో చల్లుకుంటే పంటలు సమృద్ధిగా పండడంతో పాటు ఇంటి ల్లిపాది సుఖసంతోషాలతో ఉంటారని ప్రజల ప్రగాఢ విశ్వాసం.

**వర్షాలు, వరదలు లెక్కచేయకుండా...**

జోరుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని యాక ర్పెల్లి వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండగా పోలీసులు, స్థానిక గంగపుత్రుల సహకారంతో ఆభరణాలతో వచ్చిన భక్తులను వాగు దాటించారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం అడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్ద జరగనున్న జాతరకు వేలాదిగా భక్తులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై ఆలయ అధికారులు, చైర్మన్ భోజాగౌడ్ చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.



**అమ్మవారికి బోనాలు...**

దిలావర్‌పూర్‌లో హైదరాబాద్‌కు చెందిన మిట్టపల్లి వెన్నెల, హరీష్‌స్థానికంగా ఉన్న ఫణీందర్, రఘువీరారెడ్డి అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల అనంతరం తెల్లవారు జామున గోదావరిలో స్నానాలు ఆచరించి అడెల్లి ఆలయానికి వెళ్లి అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నట్లు తెలిపారు.

**గంగ నీళ్ల జాతరకు పోలీసు భద్రత...**

నిర్మల్ జిల్లాలోని అతి ప్రాచీన దేవాలయమైన అడెల్లి పోచమ్మ గంగ నీళ్ల జాతరకు పోలీస్ భద్రతలు చేసినట్టు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. శని ఆదివారాల్లో రెండు రోజులపాటు నిర్వహించి ఈ జాతరకు దిల్వార్పూర్ సారంగాపూర్ అడెల్లి గ్రామంలో పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంఘీవద్ద నగల స్థానాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నందున అక్కడి ప్రాంతాలను పరిశీలించి రక్షణ చర్యలపై సూచనలు చేశారు. ఆదివారం జరిగే జాతరకు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలకుండా పోలీసు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం




**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ఉద్యమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరనీయమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాజరై కొండా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, బీసీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి రాజలింగు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కాల దత్తు, పద్మ శాలి సంఘం నాయకురాలు ఆశమ్మ పాల్గొన్నారు.

**పోలీసు కార్యాలయంలో..**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అలుపెరుగని పోరాటం చేశారని అదనపు ఎస్పీ బి. సురేందర్ రావు అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం, అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు 1969 ఉద్యమ సమయంలో మంత్రి పదవికి సైతం రాజీనామా చేశారన్నారు. ఆయన సేవలను గు ర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, వెనుక బడిన తరగతుల అభి వృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి, డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపర్డెంట్లు సులోచన, సంజీవ్ కుమార్, సీసీ కొండరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు- 1 ర్యాంకర్‌కు డీసీపీగా పోస్టింగ్

**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రభాత సమాచారం)**



మండలంలోని పొన్కల్‌కు చెందిన నగూరి అనిల్ కుమార్ ఓవైపు ఉద్యోగం చేస్తూనే మరో వైపు గ్రూప్స్‌కు ప్రిపేరయ్యాడు. గ్రూప్-2, 3, 4లో అర్హత సాధించాడు. గత ఏప్రిల్‌లో విడుదలైన ఫలితాల్లో గ్రూప్-1లోనూ అర్హత సాధించి డీసీపీగా ఎంపికయ్యాడు. మండలంలోని పొన్కల్‌కు చెందిన నగూరి భాగ్యలక్ష్మి-హరిదాస్ దంపతులకు ముగ్గురు కుమారులు కాగా అనిల్ కుమార్ చిన్నవాడు. పదో తగగతి వరకు జన్నారంలో, ఇంటర్ కరీంనగర్, బీటెక్ హైదరాబాద్‌లో పూర్తి చేశాడు. అనంతరం క్యాంపస్ ప్లేస్‌మెంట్లఓ భాగంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాడు. ఓ వైపు ఉద్యోగం చేస్తూనే గ్రూప్స్‌కు సిద్ధమయ్యాడు. గ్రూప్-4, 3, 2లో అర్హత సాధించాడు. గ్రూప్-4 లో అర్హత సాధించిన అనిల్ కుమార్ ఓయూలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగం చేస్తూనే గ్రూప్-1కు సిద్ధమయ్యాడు. ఏప్రిల్‌లో విడుదలైన ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 161వ ర్యాంక్, మల్టీ జోన్ స్థాయిలో 82వ ర్యాంక్ సాధించాడు. కోర్టు తీర్పు అనంతరం డీసీపీగా ఉద్యోగం సాధించాడు. హైదరాబాద్‌లోని శిల్ప కళావేదికలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందుకోనున్నట్లు అనిల్ కుమార్ తెలిపాడు. అనిల్ కుమార్ చిన్నతనంలోనే తండ్రి హరిదాస్ చనిపోగా తల్లి భాగ్యలక్ష్మి ముగ్గురు కుమారులను కష్టపడి చదివించింది. పెద్దకుమారుడు అరుణకుమార్ కండక్టర్‌గా, అజయ్ కుమార్ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఏఈగా ఉద్యోగం చేస్తుండగా, అనిల్ కుమార్ డీసీపీగా ఉద్యోగం సాధించాడు. ముగ్గురు కుమారులను ప్రయోజకులను చేసిన ఆ తల్లి ఆనందానికి అవధులు లేవు.